శ్రీరస్తు శ్రీ లలితాదేవ్యైనమః శ్రీరస్తు

# సిడ్నీపురీ శారదా స్తోత్రమాల



## శ్రీ లలితా సహస్రనామ

## పద్య నమస్సుమాంజలి

చతుర్ధ సంపుటు

భక్తి ప్రపత్తులతో


తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి

సిడ్నీ (ఆస్ట్రేలియా)

# పూరణ

పరాశక్తి లీలలు పరమాద్భుతాలుగా దర్శనమిస్తాయి నాబోటి సామాన్యులకు. ఆ లీలల్తో వినోదిస్తూ ఆవిడ తన పేరు సార్థకం చేసుకుంటూ, వాటిలో క్రీడాకారులుగా పాల్గొనే జీవులకు కలిగే ఆనందసందోహాలు, విచారసాగరాలు, సందేహసందిగ్ధాలు, ఆలోచనాలోకనాలు ఇవన్నీ ఆ క్రీడలో భాగమే అనుకుంటుంది. తన అనుగుబిడ్డలు ఇలా పడుతూ లేస్తూ, ఒంటికంటిన దుమ్ము దులుపుకుంటూ, తప్పటడుగులు, తప్పటడుగులూ వేస్తూంటే కసురుకోకుండా, కనికరపు కనుచూపులతో, కమ్మని వాత్సల్యంతో అక్కున జేర్చుకుంటుందా దొడ్డ యిల్లాలు. ఈ జీవనచక్రనేమిక్రమంలో క్రిందకీ, పైకీ తిరిగే తన సంతతి ఏ కొంచెమైనా అజ్ఞానాన్ని దులుపుకుని అసలైన జ్ఞానాన్ని కలుపుకుంటారేమోనని ఆ తల్లి ఆశ. అందుకే ఎన్నో లీలలు కల్పిస్తుంది ఎవరికేది కావాలో ఎంచుకోమన్నట్లుగా.

ఆ ఆటల్లో అనుకున్నది లభిస్తే తమ ప్రజ్ఞగా అదృష్టమనుకుని అనుభవించడం, అది అందనప్పుడు దురదృష్టమనీ, భగవంతుడు పరీక్షిస్తున్నాడనీ, ఆ భగవంతుడే శిక్షిస్తూంటే ఇక చెయ్యగలిగినదేముందని నిరాశతో క్రుంగిపోవడం - ఇవీ కష్టసుఖాలపై సామాన్యజీవుల అంతరంగ తరంగాలు. పరాశక్తి లీలాపరంపరలకు మనుష్యులు చెప్పుకునే సమాధానాలు, మనస్సుల్ని కప్పివేసే భావనిధానాలు. వాటికి మూలకారణం సత్యం గ్రహించలేని అసమర్థతే కాని పరార్థమే పరమార్థంగా జగన్నాటకాన్ని ఆడిస్తున్న ఆ మహానిర్వాహకురాలి దృష్టిలోపం కాని, సృష్టిదోషం కాని కాదు. ఆ నాటకరంగంలో అంతా పాత్రధారులే - ఆమె ఒక్కతే సూత్రధారి.

ఈ ఆంతర్యభావలహరీవిహారమే ఈ భాగంలోని నామాల అంతరార్థం. ఈ చివరి రెండు వందల నామాలు, అందులో మరీ చివరి పదకొండు నామాల్లోని

అంతరార్థం అనంతం. ఆరగించిన కొద్దీ అరిగించుకోలేనంతటి మధురవిజ్ఞానభావనాపరంపరలివి.

అసలింతవరకు ఈ అప్రయత్నకవితావాహిని నిరంతరాయంగా ప్రవహించడం ఆ శారదాదేవి కటాక్షవీక్షణప్రభావమే ! 'ఎలా సాగుతుందా?' అని మనస్సులో ఎప్పుడూ దుడుకుగానే ఉండేది. మనస్థితులు, పరిస్థితులు మహాభక్తుల్నే ఒక ఊపు ఊపి, ఆ అమ్మ అస్థిత్వాన్నే ప్రశ్నించే స్థితుల్ని కల్పించే ఆ మహామాయాయోమయంలో ఏది జరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదనేది నా వితండవాదధోరణి.

2007 జనవరి నెలలో మాలా, శ్రీ నివాసన్ దంపతులకు ఒక ఆలోచన వచ్చింది - గణపతి, సుబ్రహ్మణ్య, ఆంజనేయ విగ్రహాలను ప్రతిష్ఠించాలని. 'యద్భావం తద్భవతి' అన్నట్లుగా ఆ ఆలోచన అతి త్వరితగతిని కార్యరూపం దాల్చింది. ఎన్నో అడ్డంకులు, అధికారులతో ఇబ్బందులు ఎదురౌతాయనుకున్న పరిస్థితుల్లో కూడా అంతా సవ్యంగా నడిచి ఆ దైవప్రతిష్ఠాకార్యక్రమం ఏప్రిల్ 30, 2007 నాడు దైవజ్ఞులు నిర్ణయించిన ముహూర్తంలో నిర్విఘ్నంగా జరిగింది. ఆ తర్వాత మండలం రోజులు ప్రత్యేకాభిషేకాలు, పూజలతో ఆ క్రొత్త దేవతామూర్తులకు కూడా శాస్త్రోక్తమైన స్థాయిని కల్పించారు.

దైవాన్ని ప్రార్థించడం, అర్థించడం తేలిక. సమర్థించడం శ్రద్ధతో, శ్రమతో కూడిన బాధ్యత. ఇప్పుడు మూలదేవతకు మరో మూడు దైవాలు తోడయ్యారు కటాక్షించడానికీ, పూజలందుకోవడానికీ. ఇదివరకు చెప్పినట్లు పౌర్ణమి నాటి సాయంత్రం అమ్మవారికి నవవిధద్రవ్యాలతో చేసే అభిషేక కార్యక్రమం చాలా సమయం పడుతూండటంవల్ల వచ్చే భక్తులసంఖ్య బాగా సన్నగిల్లింది. క్రొత్త దైవాలకు

అభిషేకాలు ఎప్పుడు, ఎలా నిర్వహించాలన్న అంశంపై అభిప్రాయసేకరణలో అందరితో పాటు నాకు తోచిన విషయాలు చెప్పాను. అంతా శివశక్త్యాత్మకం, రుద్రాంశలు, భద్రాంశలు కనుక, దేవుళ్లందరూ ఒకే ఆవాసంలో నివాసంగా ఉన్నారు కనుక అమ్మవారితో సహా అందరికీ ఒకేసారి ఒకే మంత్రాలతో అభిషేకకార్యక్రమం నిర్వహిస్తే సులభము, సమర్థనీయము, శాస్త్రీయమనేది నా అభిప్రాయాల్లో ఒకటి. దానిని ఆచరించి చూద్దామనుకున్నారా దంపతులు.

అలా రెండు మూడు పౌర్ణమిలు సాగేటప్పటికి పరిస్థితులు మరింత విశదమయ్యాయి. ఒకేసారి నలుగురు అభిషేక నిర్వాహకులు, వారికి మరింతమంది సహాయకులు అవసరమని తెలిసింది. పూజ అయేటప్పటికి ఎంతో ఆలస్యమవడంతో బాగా సన్నగిలిన భక్తుల సంఖ్య, పూజానంతరశుభ్రతా కార్యక్రమం, తర్వాత భోజనాలయేటప్పటికి తేదీ మారిపోయే స్థితి, అప్పటికీ ఏ కొద్దిమందైనా మిగిలితే ఆ భక్తులకీ మర్నాడు ప్రొద్దున్నే ఆఫీసులకి వెళ్లాల్సిన బాధ్యత - ఇవన్నీ ప్రత్యక్షంగా ఎదురైన పరిస్థితులు. పరోక్షంగా ఇంకా ఏమైనా నా ఊహకందని పరిస్థితులుండి ఉండవచ్చును.

వీటికి పరిష్కారమార్గంగా 'పౌర్ణమినాటి అభిషేక, పూజాకార్యక్రమం అంతా రెండుగంటల్లో ముగించెయ్యాల'ని కొందరు పెద్దలు గట్టిగా పట్టుబట్టారు. శాస్త్రోక్త, మంత్రోక్తవిధానమా? సమయప్రధానమా? అనే సందిగ్ధంలో ఆ దంపతులకు ముందు నూయి, వెనుక గోయిగా తయారయ్యింది. శాస్త్రవిధానంగా చేసే పూర్తి అభిషేకం అసలు మానడం వారి మనసులకి నచ్చలేదు. 'ఎలా?' అని పరీక్ష పెట్టారు ఓనమాలు రాని ఈ ప్రసాదం భక్తుడికి.

"ఏం పరీక్షమ్మా నాకిది?" అని ఆ అమ్మవారిని ఓసారి మనస్సులోనే విసుక్కున్నాను. ఇంతలో దేవీభాగవతంలో ఓసారి చదివిన శ్లోకం ఒకటి గుర్తొచ్చింది. వెంటనే మరోసారి దేవీభాగవతం తిరగేస్తే, అందులో 'ప్రదోషసమయంలో అమ్మవారు సర్వాలంకారభూషితయై పరమేశ్వర తాండవాన్ని తిలకిస్తుందనీ, ఆ సమయంలో అమ్మవారికి చేసిన అభిషేక పూజులు విశేషఫలమ'నీ ఉంది. దీనితో నాకొచ్చింది సంకటస్థితి. దీనిని వారికి చెప్పానా! 'అయితే అలాగే తప్పకుండా చేద్దాం' అంటారు - దీనివల్ల వారికి నెలకు రెండుసార్లు అభిషేకశ్రమ. చెప్పకుండా ఊరుకున్నానా! పూర్తి అభిషేకం వాళ్లను మానుకోమనాలి. చివరికి అసత్యదోషానికి వెరచి, ప్రదోషవిషయం వారికి తెలియజేశాను.

'అయితే కృష్ణప్రదోషం రోజున అమ్మవారికి శాస్త్రోక్తవిధానంగా పూర్తి అభిషేకం చేద్దామనీ, పౌర్ణమినాడు సమయాభావకారణంగా లఘు అభిషేకం చేద్దామ'నీ వారు సూచించారు. అలా మొదలైంది కృష్ణప్రదోష పూర్ణాభిషేక కార్యక్రమం. పూర్వం పౌర్ణమి రోజుల్లో జరిగినట్లుగా కృష్ణప్రదోషం రోజున సాయంత్రం అమ్మవారికొక్కరికే పూర్ణాభిషేకం, లలితా, లక్ష్మీ అష్టోత్తర, ఖడ్గమాల, లలితాత్రిశతీనామాలతో పూజ, పూర్తి మంత్రపుష్పం. పౌర్ణమినాడు అమ్మవారితో సహా అన్ని దైవాలకు లఘు అభిషేకం, వారి వారికి అష్టోత్తర పూజలు, అమ్మవారికి త్రిశతీ పూజ, రెండు గంటల్లో ఇంకా కొద్దిసమయం మిగిలితే లఘు మంత్రపుష్పం, లేకుంటే లఘ్వాతిలఘుమంత్రం - ఆ తర్వాత భక్తులందరకూ భోజనాలు.

కృష్ణప్రదోష అభిషేకం మూడు నాలుగు నెలలకంటె ఎక్కువ సాగలేదు. ఓసారి విద్యుచ్ఛక్తి వల్ల అంతరాయం, మరోసారి అక్కడ పనివాళ్లు చేసే పనులు సగంలో ఆగిపోవడం, మరోసారి నేను వెళ్లలేకపోవడం - ఇలాంటి అవాంతరాలవల్ల రెండు మూడు సార్లు కృష్ణప్రదోష అభిషేకం జరగలేదు. రోజుకి 18 గంటల పైగా శ్రమపడే

ఆ దంపతులకు ఈ కార్యక్రమం వల్ల మరింత ఇబ్బంది కలగకూడదనే నా అభిప్రాయాన్ని వారికి తెలిపాను. పైగా, ఈ పూర్ణాభిషేకం మూలంగా రాత్రి జరిగే ఆలస్యం వల్ల దేవ్యాలయనిర్మాణ ప్రయత్నానికి ఏ విధమైన అడ్డంకులు రాకూడదని నిశ్చయించి, 'అభావపరిస్థితులొచ్చాయి గనుక, పౌర్ణమినాటి లఘు అభిషేకంతో సరిపెట్టుకోవలసింద'ని వారికి సూచించాను. తప్పనిసరై దానికి వారంగీకరించారు. కాని, శుక్రవారం పూజలు మాత్రం కొనసాగాలని గట్టిగా పట్టుబట్టారు. శుక్రవారాల్లో వచ్చే భక్తులు - చాలా కొద్దిమందే అయినా - 'మంత్రపుష్పాల' కోసం చివరిదాకా ఉండేవారు రాత్రి 10 గంటల వరకైనా.

పూర్ణాభిషేకంవల్ల జరిగే ఆలస్యానికి భయపడి రానివారు కొందరైతే, అసలు మంత్రపుష్పం ఎందుకుండాలన్నవారు ఇంకొందరు, లఘు అభిషేకం పట్ల అసంతృప్తిభావంతో ఉన్నవారు మరికొందరు. 'లోకో భిన్నరుచిః' - అందర్నీ సంతృప్తి పరచడం ఆ సృష్టికర్త తరమే కానప్పుడు మనమెంత?

అలా నడుస్తోంది అప్పటినుంచీ. ఈ సంఘటనల్లో చెప్పిన శ్లోకాల సరళిని బట్టి పైవిషయాలు అవగతమౌతాయి. క్రొత్త పద్ధతిలో నడిచే పౌర్ణమినాటి అభిషేకాల్లో సమయాభావం వల్ల అనుకున్నన్ని శ్లోకాలు ధారగా ప్రవహించకపోవడంతో చెప్పలేకపోయాను. ఆ సమయాల్లో అప్రయత్నధారకు కలిగిన అంతరాయాలు కూడా కవితల్లజులు ఆయా శ్లోకాలను చూస్తే గమనించగలుగుతారు. ఆ 'అంతరాయాలు' కూడా ఆ 'పెద్దావిడే' కల్పించినప్పుడు నేనెవడినీ తప్పుపట్టడానికీ, పట్టుదల పెట్టుకోవడానికీ ! తప్పుకుని తల ఒగ్గడమే నాబోటి అవివేకి, అసమర్థుడు చేయగలిగింది.

ఎల్లాగో ఆ అమ్మవారి కటాక్షవీక్షణాలవల్ల సహస్రనామశ్లోకాలు పూర్తయినాయి సర్వధారి నామ సంవత్సర జ్యేష్ఠశుక్ల దశమి 13-6-2008 శుక్రవారం నాడు. దాదాపు నాలుగున్నర సంవత్సరాల క్రిందట మీద వేసుకున్న బాధ్యత ఆ పెద్దమ్మ కనుసన్నల వెలివెన్నెల చల్లదనంతో పూర్తి అయింది.

ఇలాంటి ఎత్తలేని బాధ్యతను నెత్తిన పెట్టుకున్నందుకు ఆవిడ నాగురించి ఏమనుకుంటోందో అనే భయం ఎప్పుడూ నన్ను వెంటాడుతూనే ఉంది. ఎన్నోసార్లు తలకి మించిన భారాన్ని మీద వేసుకోవడం, దాన్ని కడతేర్చే బాధ్యతని ఆవిడ మీదకి నెట్టేయడం చిన్నప్పటినుంచీ అలవాటైన పనే నాకు. అలా కొన్ని ఇతర సందర్భాలలో ఆవిడ కాళ్లు పట్టుకుని వేడుకున్న పద్ధతులు మీతో చెప్పుకుంటే నా తలబిరుసుతనం మీకే తెలుస్తుంది.

ఉ. చేతకు మించి యొప్పుకొని చేతులు మోడిచి కావుమంచు నన్
యాతన బెట్టుచుండు యలవాటిది వీడికి యంచు నెంచకే !
నీ తనయుండనే గనుక నేరములెంచక నా మనమ్ములో
జ్యోతిప్రభాకరంబగుచు శోభిలుచుండుము ! యమ్మ ! శాంభవీ !!

(20-2-2005 ఆదివారం నాడు డా.జ్యోతి, శ్రీ ప్రభాకరరెడ్డిగారి నూతనగృహంలో భాగవత గజేంద్రమోక్షకథా పఠన సందర్భంలో)

ఉ. ఎత్తగలేని భారమును ఎందుకు నెత్తిన పెట్టుకొంటివం
చుత్తగ కోపగించకుమ ! చోద్యముగా మరి యెప్పుడేని నన్
మెత్తగ మందలింతువులె ! నేడు కృపారసదృష్టి తోడ నా
చిత్తమునన్ సదా నిలిచి సేయుము నన్ను కృతార్థు శాంభవీ !!

(7-5-2005 శనివారం డా.జ్యోతి, శ్రీ ప్రభాకరరెడ్డిగారింట్లో ప్రహ్లాదచరిత్ర ముగింపు సందర్భంలో)

ఉ. గట్టిగ పొట్టకోసినను కానగరాదొక యక్షరంబు, వా
క్పట్టును లేనివాడ నను పంతముతో నిట నిల్పినావు, ని
ప్పట్టున ప్రేమతోడ నను పారము జేర్చెడి భారమీవె ! నీ
పట్టిని గావుమమ్మ ! శివభామిని ! శ్రీహరి సోదరీమణీ !!

(25-9-2005 ఆదివారం భారతి, శ్రీప్రసాద్ గారింట్లో వామనావతారం భాగవత పఠనం సందర్భంగా చెప్పినవి.)

బాధ్యతలనుంచి పారిపోవడం నాకు తెలిసినంతగా ఆ పెద్దావిడకి తెలియదనుకుంటా పాపం ! అందుకే నేనెల్లా అర్థించినా కసురుకోకుండా నన్ను అన్ని సందర్భాలలోను గట్టుకు చేర్పించింది. అందుకే అవిడ మహనీయ, నేను దయనీయుడను.

శ్రీ శంకరుల వారి సౌందర్యలహరిలోని ఈ శ్లోకం ఎప్పుడూ మెదులుతూంటుంది నా మనస్సులో.

శ్లో. దృశాద్రాఘీయస్యా దరదళితనీలోత్పలరుచా
దవీయాంసం దీనం స్నపయ కృపయా మామపి శివే !
అనేనాయం ధన్యో భవతి న చ తే హానిరియతా
వనేవా హర్మ్యేవా సమకర నిపాతో హిమకరః !!

"కొంచెం నీ చల్లని చూపుల్తో దీనుడైన నన్ను కూడా ఒకసారి చూడవమ్మా ! దానితో నేను ధన్యుడనవుతాను. అలా చూచినందువల్ల నీకు నష్టమేమీ లేదు. అడవిపైనా, అందమైన సౌధములపైనా చంద్రుడు సమానంగానే వెన్నెల కురిపిస్తాడు గదా!"

అలా ఆ అవ్యాజకరుణామూర్తి క్రీగంటిచూపుల చల్లదనానికి అపాత్రుడనైనా పాత్రుడనై, ధన్యుడనయ్యాను.

ఈ అప్రయత్న మంత్రపుష్పాంజలికి నేను కర్తను కాను. కారయిత్రి, భావయిత్రి, కవయిత్రి అన్నీ ఆ లలితమ్మే ! ఇంతకు ముందే మనవి చేసినట్లు, వీటిల్లో కొన్ని వ్యాకరణదోషాలుండవచ్చును. అది నావంటి అజ్ఞాని వాక్‌నాళం ద్వారా రావడం వల్లనే అని నా ప్రగాఢ విశ్వాసం.

అందుకే, పండితులు, భక్తశిఖామణులైన మీకు ఈ సహస్రపుష్పాలలో కనిపించే దోషాలన్నీ నా అజ్ఞానమూలకాలేననీ, గుణాలన్నీ ఆ అమ్మ ప్రజ్ఞావిజ్ఞానప్రభావాలేననీ గుర్తించమనీ, వీటిని సహృదయంతో ఆదరించమనీ, వీటిలోని జ్ఞానమరందాన్నీ, బ్రహ్మానందసుధారసాన్నీ మీకు తోచిన విధంగా ఆరగించి, ఆ లలితాంబికా కృపాకటాక్షాలను అందుకోమనీ సవినయంగా వేడుకుంటూ,

అవ్యాజకరుణామూర్తి అనుగ్రహాన్ని సదా ఆకాంక్షించే

**- తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి**

*శ్లో. క్షరాక్షరాత్మకా సర్వలోకేశీ విశ్వధారిణీ !*

*త్రివర్గదాత్రీ సుభగా త్ర్యంబకా త్రిగుణాత్మకా !!* 146

శా. సర్వస్సృష్టిపరీత భూతసహిత స్థూలాత్మకా దీపకా !
సూక్ష్మాకార ప్రభాస విశ్వవిదిత న్నిత్యాత్మకా భాసకా !
విశ్వత్కారణయా క్షరాత్మకయుతా ధీయక్షరాయాత్మకా !
విశ్వేశాది సురేంద్రబృంద వినుతా ! సిద్ధీపురీ శారదా !! 757.

శా. ఊర్ధ్వాథోభువనాధిపత్య నిపుణ శ్శక్తీశ మాహేశ్వరీ !
ద్రవ్యస్పందన తేజపూరిత ఘనస్సృష్ట్యాధి దివ్యేశ్వరీ !
శ్రీ చక్రాంతరవాసినీ ! సుజన యోగీన్మానసా సర్వలో
కేశీ ! కేశవసోదరీ ! శుభకరీ ! సిద్ధీపురీ శారదా !! 758.

శా. కల్పాంతప్రళయేన సృష్టిపునరుజ్జీవత్వ ప్రస్తారిణీ !
దేహాంతర్య సమస్తయంత్ర చలిత శ్శక్త్యైక్య చిద్రూపిణీ !
బ్రహ్మాండాధిక కోటికోటిభువనాన్ సంరక్ష దీక్షామణీ !
యా చాతుర్దశ విశ్వధారిణి మణీ ! సిద్ధీపురీ శారదా !! 759.

(18-5-2007 శుక్రవారం)

శా. ధర్మార్థాధిక కామపూర్ణ మనసోల్లాసాభివర్షీయతా !
సత్త్వద్రాజతమోగుణాన్విత మనోభావానుసంధీయతా !
యోగాభ్యాస యమాదివర్గప్రద చిత్తైకాగ్రతానందితా !
భక్తాభీష్ట త్రివర్గదాత్రి ! రమణీ ! సిడ్నీపురీ శారదా !! 760.

శా. జ్ఞానైశ్వర్య విరాగ వీర్య యశలక్షణ్యేన సంశోభితా !
తేజశ్చేతన సత్యవర్తనయుతాన్ దేవ్యాస్తు సంపూజితా !
సౌభాగ్యాష్టకవస్తుసంస్థిత ఘనసౌరభ్య సంభావితా !
త్రైలోక్యాధిప పూజనీయ సుభగా ! సిడ్నీపురీ శారదా !! 761.

శా. అర్కేందు జ్వలతాగ్నిదీపిత మహత్తేజస్వ దృష్ట్యాత్మకా !
త్రైకాలాత్మక తత్త్వదృష్టిసమతా వీక్ష్యేతు శక్త్యాత్మకా !
సత్త్వద్రాజతమోగుణత్రయ సమత్కారుణ్యతా త్ర్యంబకా !
సర్వల్లోకసమత్వదృష్టిచలితా ! సిడ్నీపురీ శారదా !! 762.

శా. సృష్టిత్కార్యసమర్థ రాజస గుణాధిక్యేన వైరాజతా !
జీవాన్ కారుణ ప్రీతి లాలన మహస్తత్త్వాధి శక్త్యాన్వితా !
వృద్ధిర్యోగ సమృద్ధి విశ్వలయ తామస్తత్వ ధీసంయుతా !
శ్రీం హ్రీం క్లీం త్రిగుణాత్మకా ! సుతిలకా ! సిడ్నీపురీ శారదా !! 763.

(25-5-2007 శుక్రవారం)

*శ్లో. స్వర్గాపవర్గదా శుద్ధా జపాపుష్పనిభాకృతా !*

*ఓజోవతీ ద్యుతిధరా యజ్ఞరూపా ప్రియవ్రతా !!* *147*

శా. సంసద్వర్గప్రభావభోగసుఖ సంపద్వర్గ ప్రాసాదతా !

నిష్కామ్యత్కరణేన మోక్షఫలదత్కారుణ్యవీక్ష్యాధృతా !

కాలాతీతమహోన్నతాధికవర సౌభాగ్యభోగ్యప్రదా !

స్వర్గాద్యాత్ యపవర్గతా ! యభయదా ! సిద్ధీపురీ శారదా !! 764.

(31-5-2007 గురువారం అధికజ్యేష్ఠపౌర్ణమి)

శా. అజ్ఞానావృత రాగభావకలితా మాలిన్యరాహిత్యయా !

విద్యజ్ఞాన విశుద్ధతత్త్వగుణ చైతన్యాత్మకా భాసయా !

సత్యానంత నిరంజనాత్మక దయావీక్షణ్య లక్షణ్యయా !

శుద్ధా ! స్ఫూర్తిమతా ! సుధీరవినుతా ! సిద్ధీపురీ శారదా !! 765.

శా. బాలార్కారుణ కాయకాంతికలితా ! సర్వారుణా భాసితా !

ఆశాపాశవినాశ శక్తిమయ తేజోరూప సంశోభితా !

శ్రీ చక్రార్చన యోగిపుంగవ జపాసమ్యర్చనానందితా !

తత్పావిత్ర్య జపాసుమాకృతనిభా ! సిద్ధీపురీ శారదా !! 766.

(1-6-2007 శుక్రవారం)

శా. ఓంకారోద్భవ ధాతుధారణ మహస్తేజస్వ శోభావతీ !
రక్తాస్థిః రసమాంసమేదయుత సప్తద్ధాతు మూలాకృతీ !
భ్రాజస్యాది యదృశ్యధాతునిలయా ! ఓజోవతీ ! ధీమతీ !
సూక్ష్మాకార మహత్త్వశక్తి సుదతీ ! సిడ్నీపురీ శారదా !! 767.

శా. సౌందర్యారుణకాంతిమండిత శరీరాకార ముగ్ధావరా !
శౌర్యోదార పరాక్రమాన్విత సుధీరాకార తేజస్కరా !
బ్రహ్మజ్ఞాన ప్రభావ భాసిత సుధాహాసా విలాసాధరా !
సర్వస్తేజ మహోన్నత ద్యుతిధరా ! సిడ్నీపురీ శారదా !! 768.

శా. సోమాద్యాది హవిస్సుపాకయుత యజ్ఞాకార సంరక్షకా !
జ్ఞానాగ్నేన విదగ్ధ కర్మకరణాత్ యాగాన్ సుసంపోషకా !
ఆత్మైక్యత్వనుసంధనాన్ తపమహాయజ్ఞాకృతా భాసకా !
అంతర్భావిత యజ్ఞరూప వినుతా ! సిడ్నీపురీ శారదా !! 769.

శా. శ్రద్ధాభక్తిసమేత కార్యకరణాన్ సుప్రీత సంపన్నతా !
సర్వజ్జీవసమత్వ ప్రేమనియత స్వత్పాలనా ధీయుతా !
మాహేశ్వవ్రతదీక్షసన్మత సదాచారేణ సంవర్తితా !
విశ్వక్షేమ ప్రియవ్రతా ! సదా సదయుతా ! సిడ్నీపురీ శారదా !! 770.

(9-6-2007 శనివారం గణపతి మండలాభిషేకానంతర పూజ -
8-6-2007 శుక్రవారం పెద్ద గాలివాన వలన దేవ్యాలయానికి
వెళ్లలేకపోయాను)

*శ్లో. దురారాధ్యా దురాధర్షా పాటలీకుసుమప్రియా !*
*మహతీ మేరునిలయా మందారకుసుమప్రియా !!* *148*

శా. దుర్వ్యాపార ధురీణ దుష్టజన సంకల్పాని నిర్వారయా !
జన్మానేక యపూర్వపుణ్యఫలితాన్ త్వత్పాదసంసేవయా !
చాంచల్యాన్విత చిత్తవృత్తిచలితజ్జీవాన్ దురారాధ్యయా !
సంస్కారైర్యుత యోగిపుంగవనుతా ! సిడ్నీపురీ శారదా !! 771.

శా. సామర్థ్యం ధనయుక్తిశౌర్య మహిమోపేతాది శక్త్యాన్వితా !
కించిత్జ్ఞానయుతేంద్రియాధృత విలోలల్లోకనద్వశ్యతా !
పూర్ణజ్ఞానప్రణీత సన్నుత దురాధర్షా ! ప్రహర్షాకృతా !
భక్తిర్మాత్ర సమస్త శక్తి వరదా ! సిడ్నీపురీ శారదా !! 772.

శా. గౌరశ్వేతసమిశ్రవర్ణ మిళిత శ్శోభాస్సుమాసక్తయా !
సర్వజ్జీవసమత్వ ప్రేమ మమతాపూర్ణత్వ సంకేతయా !
సృష్టిర్వ్యాప్త వసంతరాగకలితా యానందితా తన్మయా !
తేజోద్దీపక పాటలీసుమప్రియా ! సిడ్నీపురీ శారదా !! 773.

(15-6-2007 శుక్రవారం)

శా. సర్వోన్నత్య మహత్త్వపూర్వక నవశ్శక్త్యోఘ పూర్ణాకృతీ !
సౌషుమ్న్యాంతర నాడితంత్ర మధురాలాపానుభవ్యాధృతీ !
బ్రహ్మాండాది యమోఘసృష్టి మహితతత్త్వైక శోభావతీ !
బ్రహ్మానందసుధానురక్త మహతీ ! సిడ్నీపురీ శారదా !! 774.

శా. సృష్టిర్మధ్య స్వయంప్రకాశయుత శైలాగ్రేణ యాసీనయా !
సాహస్రారకచక్రసంస్థిత మహాకామేశ సంభావ్యయా !
మాయాభేదన శక్తిసంయుత నవావర్ణేన సంపూజ్యయా !
శ్రీ చక్రాంతరబిందు మేరునిలయా ! సిడ్నీపురీ శారదా !! 775.

శా. సర్వాభీష్టఫలప్రదాతృ సుమసౌరభ్యేన సంప్రీతయా !
సృష్టిత్కారణ బీజలక్షణయుతాన్ పుష్పాన్ సదాధారయా !
ధ్యానన్మాత్ర మనోవికాసప్రదతా ! సర్వాన్ కృపావీక్షయా !
మందారాఖ్య సుమప్రియా ! శుభమయా ! సిడ్నీపురీ శారదా !! 776.

(22-6-2007 శుక్రవారం)

*శ్లో. వీరారాధ్యా విరాడ్రూపా విరజా విశ్వతోముఖీ !*

*ప్రత్యగ్రూపా పరాకాశా ప్రాణదా ప్రాణరూపిణీ !!* *149*

శా. మాహేంద్రాది దివౌకసార్చిత ఘనశ్శ్యారే సమారాధ్యయా !
అద్వైతామృతపాన ధర్మసుగుణోపేతాధిసంసేవ్యయా !
త్రైమూర్త్యేన సదాసుపూజిత సువీరారాధ్య సంహర్షయా !
శ్రీ విద్యాచరణాధియోగివినుతా ! సిడ్నీపురీ శారదా !! 777.

శా. విశ్వవ్యాప్త సమస్తజీవగుణ శక్తిత్తత్త్వ ధీరాధిపా !
ఊర్ధ్వాధోభువనాధివర్తిత గభీరాకార శోభార్ణవా !
యావత్సృష్టి సుపాలనాధృత విరాడ్రూపా ! ప్రమోదావరా !
బ్రహ్మాండాంతర వర్తితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 778.

శా. సృష్టిత్పూర్వ ప్రభాసమాన మహితశ్శక్త్యైక్య తేజోధరా !
సత్త్వద్రాజతమోయతీత సుగుణాకారాధి శోభావరా !
జ్ఞానధ్యానసమాధియోగనిహిత స్సంయమ్య ధీరావరా !
శుద్ధస్సత్త్వ మహత్త్వరూప విరజా ! సిడ్నీపురీ శారదా !! 779.

శా. స్థూలస్సూక్ష్మ చరాచరేణ సమతా దృశ్యేతి శక్తిప్రదా !
యావద్విశ్వసమానురాగ వదనాలంకారశోభాస్పదా !
కర్మస్సాక్షి ప్రభావమానిత కృపావీక్షణ్య దీక్షైస్సదా !
లోకాలోకన విశ్వతోముఖివరా ! సిడ్నీపురీ శారదా !! 780.

(29-6-2007 శుక్రవారం)

శా. బాహ్యాద్దృష్టి నదృశ్యమాన మహిమాంతర్భాస చిద్రూపయా !
యాపంచేంద్రియ మోహపాశ నియతాంతర్యాత్మ యాకారయా !
ప్రత్యక్కారణ శోధనాద్భుత వరశ్శక్తిర్మయా భాసయా!
ప్రత్యగ్రూప ! యపారసారస కృపా ! సిడ్నీపురీ శారదా !! 781.

(30-6-2007 శనివారం నిజజ్యేష్ఠపౌర్ణమి లఘు అభిషేకం)

శా. అంతర్వ్యాప్త ప్రకాశసంయుత మహాకాశాన్ బహిర్వ్యాప్త యా
కాశాన్ ధ్యానతపాది యోగయుత సంధానత్వ శక్తిప్రదా !
సూక్ష్మాకారక దహ్రశోభిత పరాకాశాఖ్య ప్రఖ్యాతయా !
పాపౌఘాది వినాశశక్తి మహితా ! సిడ్నీపురీ శారదా !! 782.

శా. త్వక్ చక్ష్వాదిక యింద్రియాధృత ఘనశ్శక్తిప్రదా ! జీవదా !
వృద్ధిక్షీణగుణాది యైహిక విలక్షణ్యా దృతీతాత్మయా !
దేహాంతర్య సమస్తప్రాణనిలయ శ్శక్తిత్వయా ! ప్రాణదా !
జీవజ్జీవప్రణీత శక్తివరదా ! సిడ్నీపురీ శారదా !! 783.

శా. దేహవ్యాప్త ప్రధానసారసగుణా ద్దివ్యాద్భుతా వేషిణీ !
పంచద్వాయుయుత శ్శరీరచలిత శ్శక్తిప్రభాభాసినీ !
జీవాన్ దోహదకారిణీ ! సకల లోకాలోక సంచారిణీ !
బ్రహ్మత్తత్త్వక ప్రాణరూపిణి ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 784.

(6-7-2007 శుక్రవారం)

*శ్లో. మార్తాండభైరవారాధ్యా మంత్రిణీన్యస్తరాజ్యధూః !*

*త్రిపురేశీ జయత్సేనా నిస్త్రైగుణ్యా పరాపరా !!* *150*

శా. భానోర్మండలమధ్య సుస్థిత మహానారాయణేనార్చితా !
తేజోపూర్ణ మహేశ్వరార్చిత మహత్త్వశ్శక్తి సంపూర్ణతా !
వాగ్భూతాధిప సన్నుతా ! యఖిలమార్తాండాది యద్భైరవా
రాధ్యా ! సాధ్యసమస్తసిద్ధి వరదా ! సిడ్నీపురీ శారదా !! 785.

శా. విశ్వద్రాజ్యసుపాలనాధృత మహాభారాన్వహా శ్యామలా
కారా ! కృష్ణసమప్రభాయుత కృపావీక్షణ్య లక్షణ్యతా !
సత్సంకల్పక మంత్రిణీ మహిత విన్యస్తస్య సద్రాజ్యధూః !
మంత్రద్దైవతరాజశక్తి ప్రదతా ! సిడ్నీపురీ శారదా !! 786.

(12-7-2007 గురువారం నిజజ్యేష్ఠ కృష్ణప్రదోష అభిషేకానంతరం)

శా. స్థూలస్సూక్ష్మకకారణాకృత శరీరాధీశ మాహేశ్వరీ !
తారా మధ్యమ మంద్రవాక్ త్రిషధ సువ్యక్తాది విద్యేశ్వరీ !
బ్రహ్మోవిష్ణుమహేశలోక త్రిపురేశీ ! సర్వలోకేశ్వరీ !
అంతస్సుస్మిత దివ్యప్రజ్ఞ మహితా ! సిడ్నీపురీ శారదా !! 787.

శా. సర్వశ్శక్తిసమేత సత్కృత మహామంత్రాధి సైన్యాధిపా !
దుష్టద్దైత్యవినాశ దేవనిచయ స్సేనాధిరాజాధిపా !
అంతశ్శత్రు నిబర్హణాధృత జయత్సేనా ! యమేయాత్కృపా !
సత్త్వజ్ఞానసమత్వభావప్రదతా ! సిడ్నీపురీ శారదా !! 788.

శా. కర్మప్రేరక కారణాత్మక గుణాన్ రాహిత్య సాద్గుణ్యయా !
సృష్టిస్థిత్లయకార్య నిర్వహణభారోదార నిర్లేపయా !
దైవన్మానవ యాసురీగుణ యతీతాధిక్య శక్తిర్మయా !
నిస్త్రైగుణ్య యగణ్యసద్గుణగణా ! సిడ్నీపురీ శారదా !! 789.

శా. బ్రహ్మస్సృష్టి సమన్వయాకృత జగత్వ్యాప్తాధిదైవాత్మకా !
ఆత్మజ్ఞానప్రభావ యైహికవరద్విద్యప్రతిష్ఠాత్మకా !
చైతన్యాత్మక జీవలక్షణ మనోభావాది దేహాత్మకా !
సర్వజ్ఞాన పరాపరా ! శుభకరా ! సిడ్నీపురీ శారదా !! 790.

(13-7-2007 శుక్రవారం)

*శ్లో. సత్యజ్ఞానానంతరూపా సామరస్యపరాయణా !*

*కపర్దినీ కళామాలా కామధుక్కామరూపిణీ !!* *151*

శా. కాలాతీత యనంతమోద మహిమౌన్నత్యాధి లక్షణ్యయా !

వృద్ధిర్నాశన రాహితాక్షర మహత్త్వాకార ప్రాకాశయా !

నైర్గుణ్యోత్తమ బ్రహ్మతత్త్వ పరమానందానుభవ్యాన్మయా !

సత్యజ్ఞాన యనంతరూప విభవా ! సిడ్నీపురీ శారదా !! 791.

శా. ప్రాకాశాది విమర్శశక్తి సమభావాకార సంపద్గుణా !

సత్త్వత్తేజ మహత్త్వతత్త్వ సమత వ్యాప్తైక భావాద్గణా !

పూర్ణజ్ఞాన ప్రభావమోద ప్రభవానందాది సల్లక్షణా !

సామాచార పరాయణా ! శుభగుణా ! సిడ్నీపురీ శారదా !! 792.

(20-7-2007 శుక్రవారం)

శా. కాలాభ్రాం శశిఖండమండిత జటాజూటాన్వితాశోభినీ !
జ్ఞానానంద సుధాపయోధినిలయ స్సంయోజితా భాసినీ !
రంగత్తుంగతరంగ సంగమిత భావానంత దివ్యన్మణీ !
శక్తిఃపూర్ణ కపర్దినీ ! వరఖనీ ! సిడ్నీపురీ శారదా !! 793.

శా. చాతుష్షష్టికళా విలాసిత గళద్దామ ప్రభాలంకృతా !
హేమాంశుద్యుతి షోడశాత్మక కళాలాస్యద్భుతా భాసితా !
బ్రహ్మోర్కానలరుద్రపూర్వక కళామాలాస్య సంశోభితా !
నిత్యాదేవత సత్రపూజిత నుతా ! సిడ్నీపురీ శారదా !! 794.

శా. ధీసామర్ధ్య ప్రభావ సంయుత మహద్వాగ్వైఖరీ శోభినీ !
అవ్యక్తాకృత కామరూప సుజనాంతర్యేణ సంవాసినీ !
కామాద్యైహిక పారమార్థిక లసద్ధుగ్గేతు ప్రాసాదినీ !
భక్తాన్మానస కామధుక్ ! కృపఖనీ ! సిడ్నీపురీ శారదా !! 795.

శా. భక్తారాధన సుస్వరూప మహిమోపేతాధి సద్వేషిణీ !
సృష్టిత్కల్పనవాంఛశక్తి కలితత్కామేశ్వరాకారిణీ !
చింత్యన్మాత్ర యభీష్టరూపమహిత ద్దృశ్యాత్మనా మానినీ !
సర్వానుగ్రహ కామరూపిణి ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 796.

(27-7-2007 శుక్రవారం)

*శ్లో: కళానిధిః కావ్యకళా రసజ్ఞా రసశేవధిః !*

*పుష్టా పరాతనా పూజ్యా పుష్కరా పుష్కరేక్షణా !!* 152

శా. జ్యోత్స్నాపూరిత చంద్రకాంతి ప్రభవోల్లాసా విలాసాంబుధీ !
రూపశ్శబ్ద సువిద్యమూలకకళా శ్రీసంయుతాంభోనిధీ !
వేదశ్శాస్త్ర ప్రణీత సత్కళకళానిష్ణాత ప్రజ్ఞానిధీ !
బ్రహ్మజ్ఞాన కళానిధీ ! రసనిధీ ! సిడ్నీపురీ శారదా !! 797.

శా. ధర్మజ్ఞానప్రధాన సారస నిగమ్యాకార భాస్వత్కళా !
రమ్యార్థప్రతిపాదనాత్మక సుకావ్యోల్లాస సంపత్కళా !
కావ్యోద్భాస యమర్త్య తాత్త్విక ఘనస్సంజీవనీ చిత్కళా !
చైతన్యాత్మక కావ్యసత్కళకళా ! సిడ్నీపురీ శారదా !! 798.

శా. శృంగారాద్భుత వీరరౌద్ర కరుణాశాంతాది సారస్యతా !
సర్వస్స్వరసరూప బ్రహ్మవిదిత జ్ఞానోల్లసద్భాసితా !
శ్రీచక్రాంతర షోడశాకృత సుధాధారాభి సద్వర్షితా !
ఆనందం సరసజ్ఞ ప్రజ్ఞమహితా ! సిడ్నీపురీ శారదా !! 799.

శా. వేదశ్శాస్త్రప్రమాణ సద్రసయుత ప్రాణాత్మకా ధీనిధీ !
యోగధ్యాన సమాధినిష్ఠిత మనోల్లాసానుభావాన్నిధీ !
బ్రహ్మానందరసానుభావ ఘనరూపా ! సారసాంభోనిధీ !
తద్ బ్రహ్మ రసశేవధీ ! వరనిధీ ! సిడ్నీపురీ శారదా !! 800.

(3-8-2007 శుక్రవారం)

శా. బ్రహ్మోత్తత్త్వవిదుత్తమాశ్రిత పరబ్రహ్మాత్మకారూపిణీ !
షష్ఠిత్రింశ సుతత్త్వభాసిత శుభాంగాకార సద్వేషిణీ !
సర్వోన్నత్య మహత్త్వ చిత్కళ ప్రభావిష్కార యాకారిణీ !
పుష్టా ! శిష్టవిశిష్టపూజితవరా ! సిడ్నీపురీ శారదా !! 801.

శా. సృష్టిత్పూర్వ నిరామయాకృత మహాదేవస్య దివ్యాంగనా !
కాలాతీత స్వయంప్రభా విభవ సర్వజ్ఞత్వ శక్తిర్ఘనా !
నిత్యన్నిర్గుణ సర్వతంత్ర నియతశ్శక్తిత్వ ధీరావనా !
బ్రహ్మానంద పురాతనా ! సురఘునా ! సిడ్నీపురీ శారదా !! 802.

శా. దేవాతీత సమర్థశక్తి సహిత స్సర్వేస్సదా పూజితా !
నైర్గుణ్యాత్మక బ్రహ్మతత్త్వ మహిమోపేతాధి సిద్ధ్యాన్వితా !
సృష్టిస్థిత్‌లయకారణాత్మక చిదానందానుభావాకృతా !
పూజ్యా ! పూర్ణదయాకృతా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 803.

శా. అత్యోన్నత్య మహత్త్వలగ్న నిహితత్కాలస్వరూపావరా !
పుష్కార్యాధృతిమూలశక్తి మహితత్కారుణ్యగంగాధరా !
బార్హస్పత్యక కాలమాననియత త్వద్మేక్షణా సుందరా !
సర్వవ్యాపక పుష్కరా ! శుభకరా ! సిడ్నీపురీ శారదా !! 804.

శా. నానాయౌషధపూర్ణ సత్సహనలక్షణ్యైన సద్వీక్షణా !
పుష్టిస్సద్గుణపూర్ణ దర్శిత మహానందానుభావాద్గణా !
సృష్టిర్పోషక దీక్షణాధృత కృపాపూర్ణాభిసల్లక్షణా !
సౌందర్యాన్విత పుష్కరేక్షణ ఘనా ! సిడ్నీపురీ శారదా !! 805.

(10-8-2007 శుక్రవారం ఆషాఢ కృష్ణప్రదోషం అభిషేకం)

*శ్లో. పరంజ్యోతి పరంధామ పరమాణుః పరాత్పరా !*

*పాశహస్తా పాశహంత్రీ పరమంత్రవిభేదినీ !!* *153*

శా. సర్వోత్కృష్ట మహత్త్వ కాంతి మహితత్తేజస్వ శోభావతీ !
జ్యోతిర్మూలక భాసమాన పరమౌన్నత్య ప్రభాసాకృతీ !
చంద్రార్కానల తేజమూలక పరంజ్యోతీ ! విలాసాధృతీ !
జీవాత్మాకృత విశ్వభావ సుదతీ ! సిడ్నీపురీ శారదా !! 806.

శా. జాగృత్స్వప్నసుషుప్తి సాక్షినిలయ స్సంకల్పకల్పద్రుమా !
స్వప్రాకాశిత మార్గదర్శక పరాశక్తిస్స జ్యోతిర్గమా !
శాంతం సత్యనిరంజనాత్మక పరంధామా ! సురేంద్రోత్తమా !
జ్ఞానానంద శుభానుభూతి పరమా ! సిడ్నీపురీ శారదా !! 807.

శా. సూక్ష్మాత్యంతరశక్తిమూల యణురాకారేణ సద్వ్యాపితా !
వేదప్రోక్త యణోరణీయ మహతోమాహాత్మనాభాసితా !
స్వాహంబ్రహ్మావరానుభావ విదితద్విజ్ఞాన ప్రాకాశితా !
విశ్వాత్మా ! పరమాణురూప వినుతా ! సిడ్నీపురీ శారదా !! 808.

శా. బుద్ధ్యాహంకృత చిత్యధిక్య మహతాతీతే ప్రభావిష్కరా !
సర్వశ్రేష్ఠ త్రిమూర్తిదైవత మహత్త్వాధిక్య శక్తీశ్వరా !
కల్పాతీత యమేయకాల మహిమస్థిత్యాది సర్వేశ్వరా !
కాలాతీత పరాత్పరా ! సురవరా ! సిడ్నీపురీ శారదా !! 809.

(17-8-2007 శుక్రవారం)

శా. జన్మస్థితిలయబంధబంధుర భవత్పాశాన్నియంత్రీకృతా !
రాగద్వేషసుఖాదిభావ నియతాకారాధి ప్రజ్ఞావృతా !
జీవద్దేవవరానుబంధనియతశ్శక్తిప్రభా సంయుతా !
సంసారావృత పాశహస్త వినుతా ! సిద్ధీపురీ శారదా !! 810.

శా. లజ్జాశంకజుగుప్స శీలభయకారుణ్యాని విచ్ఛేదినీ !
ఆశావేశవిమోహకర్మ భవబంధక్లేశ నిర్మూలినీ !
నానాక్లేశసమావృతాధిజన మోక్షన్మార్గప్రాసాదినీ !
భక్తానుగ్రహ పాశహంత్రి ఘనతా ! సిద్ధీపురీ శారదా !! 811.

శా. దుర్మంత్రాంగప్రభావసంయుత దురాహంకార నిర్మూలినీ !
క్షుద్రస్తంత్ర యుపాసనాకృత ఘనద్దైత్యాని సంహారిణీ !
స్వాత్మస్యాత్ పరకీయభావన లవాన్ రాహిత్య సంశోభినీ !
శ్రీ శక్తీ ! పరమంత్రభేదిని ! మణీ ! సిద్ధీపురీ శారదా !! 812.

(24-8-2007 శుక్రవారం)

*శ్లో: మూర్తాఽమూర్తాఽనిత్యతృప్తా మునిమానసహంసికా !*

*సత్యవ్రతా సత్యరూపా సర్వాంతర్యామినీ సతీ !!* *154*

శా. పృథ్వ్యాపాగ్నిపరీత తత్త్వవిదిత స్థూలాత్మకాకారిణీ !

నామానేక సురూప శోభిత గుణాలంకార సద్వేషిణీ !

సర్వజ్జీవ ప్రధానరూప విమలాకారా లసద్రూపిణీ !

మూర్తా ! స్ఫూర్తియుతా ! సుకీర్తి మహితా ! సిడ్నీపురీ శారదా !! 813.

శా. కూటస్థాక్షర బ్రహ్మతత్త్వ విమల స్సత్యాన్వితా భాసితా !

విజ్ఞానాత్మక బిందుమాత్ర సకలశ్శక్తిత్వ సత్త్వాకృతా !

నైర్గుణ్యాధృత సర్వసృష్టి సమతా మూర్తిత్వ నిత్యాకృతా !

సూక్ష్మాతీత యమూర్తిమత్వ మహితా ! సిడ్నీపురీ శారదా !! 814.

శా. సర్వాహ్లాదకరేతి భక్తమనసాధిష్ఠాన సంప్రీతయా !

తాదాత్మ్యాది యమేయభక్తి నియత స్సంతోషిత స్వాంతయా !

సృష్టిత్కార్యక్రమానుసార బహుధా సంతుష్ట సంపుష్టయా !

ప్రజ్ఞామాత్ర యనిత్యతృప్త సదయా ! సిడ్నీపురీ శారదా !! 815.

శా. మౌనధ్యానతపోధనాన్మన విహారానంద సంధాయకా !

హంసద్వంద్వ సమర్చయే న్మునిగణాన్ సంప్రీత యాహ్లాదకా !

యాయోగాన్మునిమానసాంతర సదాలాస్యేతు శ్రీ హంసికా !

హ్రీంకారాంతర బిందురూప నిలయా ! సిడ్నీపురీ శారదా !! 816.

(31-8-2007 శుక్రవారం)

శా. బ్రహ్మల్లక్షణ నిశ్చితాధృత ప్రభా శోభాయమానాకృతా !
నిత్యస్సత్య ప్రతిష్ఠితా ! విమలవాక్ సంస్కార భావాన్వితా !
ధర్మజ్ఞానప్రభావితాఖిల జగత్సంరక్ష సత్యవ్రతా !
పశ్యంతీ పరవాక్స్థితామరనుతా ! సిద్ధీపురీ శారదా !! 817.

శా. ఆస్థిత్వ ప్రతిపాదనాత్మక మహావిజ్ఞాన ధీరాధిపా !
త్రైకాలాంతర నిత్యసుస్థిత ఘనశ్శక్తీశ భావాధిపా !
బ్రహ్మజ్ఞాన ప్రభావిభాసిత శుభాంగాకార సద్యత్కృపా !
మిధ్యాభాసక సత్యరూప విదితా ! సిద్ధీపురీ శారదా !! 818.

శా. సర్వజ్జీవ హృదంతరాళ దహరాకాశే సదా వాసినీ !
బ్రహ్మాండాంతర చేతనా జడపదార్థాంతర్య తద్వ్యాపినీ !
ఊర్ధ్వాధోభువనైకశక్తి మహితస్సర్వాంతరా యామినీ !
హంసాకార మహత్వ తత్త్వకరణీ ! సిద్ధీపురీ శారదా !! 819.

శా. సత్యాకార సమస్తసృష్టి నియత శ్శక్తిత్వ శోభావతీ !
పాతివ్రత్య సులక్షణాన్విత మహేశ్వర్యానురాగాకృతీ !
సప్తన్మాతృక శక్తిరూప సుదతీ ! దాక్షాయణీ ! ధీమతీ !
బ్రహ్మైకాగ్రత చిత్తశోభిత సతీ ! సిద్ధీపురీ శారదా !! 820.

(7-9-2007 శుక్రవారం)

*శ్లో. బ్రహ్మాణీ బ్రహ్మ జననీ బహురూపా బుధార్చితా !*
*ప్రసవిత్రీ ప్రచండాఽజ్ఞా ప్రతిష్ఠా ప్రకటాకృతిః !!* 155

శా. సర్వస్సృష్టి సమర్ధశక్తి సహిత స్సర్వేశ్వరాకారిణీ !
వేదశ్శాస్త్రపురాణ కావ్యవిదిత ద్విజ్ఞానప్రజ్ఞామణీ !
బ్రహ్మజ్ఞాన ప్రభావిభాసిత మహానందాభిసంహ.ర్షిణీ !
బ్రహ్మాణీ ! రమణీయ ప్రాజ్ఞ రమణీ ! సిడ్నీపురీ శారదా !! 821.
(9-9-2007 ఆదివారం శ్రావణ కృష్ణప్రదోష అభిషేకం)

శా. భూతాన్జాయత జీవలీనమహిమ శ్శక్త్యోఘ ధీరోత్తమా !
శ్రీ కర్యాద్గుణ శుద్ధముక్త సకలాధారా సురేంద్రోత్తమా !
ఆనందాన్మయకోశ సంస్థిత పరాకాశాధి భావోత్తమా !
మోక్షజ్ఞానద బ్రహ్మణే ! శుభగుణే ! సిడ్నీపురీ శారదా !! 822.

శా. విశ్వస్సృష్టి విధాన ధారణ గుణాకారేణ సంశోభినీ !
వాత్సల్యాత్పరిపూర్ణపూత మనసోల్లాసా విలాసాన్మణీ !
జీవాన్ మాతృకప్రేమరూప సమతానందానుసంధాయినీ !
సర్వొన్నత్యక దైవరూప జననీ ! సిడ్నీపురీ శారదా !! 823.

శా. సర్వజ్జీవ సమస్తవస్తునిచయాకారాధి దైవాధిపా !
ఏకంసత్ బహుధా వదంతి జగతత్కారుణ్య వీక్ష్యాధిపా !
వేదశ్శాస్త్రపురాణ సన్నుత విరాడ్రూపా ! ప్రసాదత్కృపా !
విశ్వాత్మా ! బహురూప సన్మతనుతా ! సిడ్నీపురీ శారదా !! 824.

శా. ఆధివ్యాధినిపీడ దుఃఖజనతా యార్తిత్వ నిర్వారితా !

తత్త్వజ్ఞానవరాభిలాషిత జనజ్జిజ్ఞాసయా పూరితా !

కామార్థాన్విత మానసాంతర మహస్సంతుష్టి ప్రాసాదతా !

జ్ఞానానంత బుధార్చితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 825.

(14-9-2007 శుక్రవారం)

శా. యా౹బహ్మాది పిపీలికాని సృజనశ్శక్తి౹ప్రభా భాసినీ !
సంకల్పాది ప్రసూతికాంత ప్రసవ ప్రజ్ఞత్వ ప్రాసాదినీ !
బుద్ధిశ్చేతన చిత్తవృత్తి మహదాహంకార సృష్టిర్మణీ !
వాగర్థాన్ ప్రసవి౹త్రి ! ధా౹త్రివినుతా ! సిడ్నీపురీ శారదా !! 826.

శా. తీ౹వ౹క్రోధ యను౹గహేణ ఫలదా శిక్షేణ రక్షేణవా !
కాలాంత౹ప్రళయాగ్ని భీషణ ప్రభూతర్ధూత శక్త్యేనవా !
కాలాతీత ప్రభావశాసన మహత్త్వాధి ప్రచండార్ణవా !
చండద్దండన మండితాకృత ఘనా ! సిడ్నీపురీ శారదా !! 827.

శా. భీషావేష నియంతృశక్తి మహిమోద్దీపే ప్రభా సంయుతా !
త్రైమూర్త్యాద్యమరాన్ ప్రశాసనకృత ద్విజ్ఞానభాసాన్వితా !
వేదశ్వాసితయుక్తధర్మ నియతత్వాలా సముత్సాహితా !
ఆజ్ఞా ! ప్రజ్ఞ ప్రభావ విజ్ఞతమయా ! సిడ్నీపురీ శారదా !! 828.

శా. సృష్ట్యాధిష్ఠిత ప్రజ్ఞమాత్ర జగదాధారాధిభూతాత్మకా !
విజ్ఞానాకృత సర్వవస్తుగుణ ప్రాకాశాద్విమర్శాత్మకా !
స్వద్ధర్మాన్ సతతం ప్రతిష్ఠిత వరాదృష్ట ప్రతిష్ఠాత్మకా !
శాంతస్సత్యగుణాత్మకా ! వరనికా ! సిడ్నీపురీ శారదా !! 829.

శా. విశ్వందర్పణ దృశ్యమాన వివిధాకారే విరాజాకృతా !

దేహాంతర్య హృదంతరాళ యతులస్తేజాత్మకా ధీయుతా !

శ్రీ చక్ర ప్రథమావృతానిలయ యోగిన్యాఖ్య నిత్యాకృతా !

యాస్పృష్టిప్రకటాకృతీ ! గుణవతీ ! సిడ్నీపురీ శారదా !! 830.

(21-9-2007 శుక్రవారం)

*శ్లో. ప్రాణేశ్వరీ ప్రాణదాత్రీ పంచాశత్పీఠరూపిణీ !*

*విశృంఖలా వివిక్తస్థా వీరమాతా వియత్ప్రసూః !!* 156

శా. పంచప్రాణ ప్రమాణ కారణ గుణాధిష్ఠాన శక్తీశ్వరీ !
దేహానంతర కర్మచాలిత పునర్జన్మప్రదానేశ్వరీ !
సర్వజ్జీవ సచేతనాత్మక మహేశ్వర్యాఖ్య ప్రాణేశ్వరీ !
ముఖ్యప్రాణ సురూప బావనకరీ ! సిద్ధీపురీ శారదా !! 831.

శా. జన్మస్థిత్లయకారణాకృత జగత్ప్రాణాధికారాకృతీ !
దేహాంతర్య విశుద్ధిచక్ర దహరాకాశాధికోశాకృతీ !
జీవద్దేవ వరానుబంధమహిత శ్శక్తిత్వ హంసాకృతీ !
చైతన్యాత్మక ప్రాణదాత్రి ! సుమతీ ! సిద్ధీపురీ శారదా !! 832.

శా. ఆదిక్షాంత సమస్త మాతృకగణోత్తేజస్వ చిద్రూపిణీ !
శ్రీపీఠాది యపూర్వతీర్థ మహిమ శ్శక్తిప్రభాకారిణీ !
శ్రీచక్రాకృత దేహసంస్థిత సదా సర్వత్ర సంచారిణీ !
పంచాశద్వరపీఠరూపిణి ! మణీ ! సిద్ధీపురీ శారదా !! 833.

(26-9-2007 బుధవారం భాద్రపదపౌర్ణమి)

శా. విజ్ఞానప్రభమాత్ర సర్వజనతా సంసారపాశాన్ హతా !
దేహాంతర్య ప్రసిద్ధగ్రంథి ప్రయుతత్ పాశాన్ ప్రవిచ్ఛేదతా !
సర్వాధిక్య యధికృతాన్విత ఘనశ్శక్తిత్వ సంశోభితా !
స్వస్వాతంత్ర్య విశృంఖలా ! సువిమలా ! సిడ్నీపురీ శారదా !! 834.

శా. నిర్లేపాత్మక నిశ్చలాధృత వరద్విజ్ఞాన తేజోమయా !
జీవాంతర్యక బాహిరస్థిత గుణాన్ రాహిత్య తత్త్వజ్ఞయా !
సృష్ట్యాతీత మహత్త్వపూర్ణత వివిక్తస్థాఖ్య ప్రఖ్యాతయా !
సోహంబ్రహ్మ సుభావనాగుణమయా ! సిడ్నీపురీ శారదా !! 835.

శా. త్రైమూర్త్యాది సురేంద్రవీరవర శక్తిత్తత్త్వ సంశోభితా !
ధైర్యోత్సాహ సమన్వితాద్భుత పరాక్రమ్యాద్గుణోద్దీపితా !
శ్రీ విద్యాచరణాస్సుయోగివినుతా ! శ్రీ వీరమాతాధృతా !
ధర్మాచారప్రవర్త సజ్జననుతా ! సిడ్నీపురీ శారదా !! 836.

శా. భూతాద్యప్రసవాన్మయాద్భుత పరబ్రహ్మాత్మకారూపిణీ !
మాహత్తత్త్వ యహంకృతాది సకలద్భూతాప్రభావేషిణీ !
సృష్టిత్పూర్వ నిజాత్మతేజ గగనాధీశా శుభాకారిణీ !
బ్రహ్మత్తత్త్వ వియత్ప్రసూః ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 837.

(28-9-2007 శుక్రవారం)

(5-10-2007 శుక్రవారం నాడు జ్వరం వచ్చింది. గుడి చుట్టూతా నీళ్ల గొట్టాలు బాగుచేత సాగుతూండటం వల్ల మాలా గారు రావద్దన్నారు.)

*శ్లో. ముకుందా ముక్తినిలయా మూలవిగ్రహరూపిణీ !*

*భావజ్ఞా భవరోగఘ్నీ భవచక్రప్రవర్తినీ !!* *157*

శా. జ్ఞానధ్యాన తపోనియమ్య వరయోగేశ్వర్య ముక్తిప్రదా !

కాలాతీత గుణాత్మకా సహిత సృష్టిర్మూలశక్తిప్రదా !

పుంసాం మోహనకృష్ణరూప విదితద్వంద్వా ! ముకుందా ! సదా !

భక్తానుగ్రహ మోక్షమార్గవరదా ! సిడ్నీపురీ శారదా !! 838.

శా. సాలోక్యాదిక సార్షిరూప తవ సామీప్యాన్ సుసారూప్య తత్

సాయుజ్యాద్వివిధైశ్చ ముక్తివిభవ ప్రాసాదశక్త్యాత్మయా !

షట్చక్రాంతరశక్తిపీఠ తవయారాధ్యాన్ సదా పాలయా !

భక్తిర్భావజనిత్య ముక్తినిలయా ! సిడ్నీపురీ శారదా !! 839.

శా. సృష్టిత్కారణధారణాత్మక పరబ్రహ్మోద్గుణావేషిణీ !

భూతాద్యాద్వినియోగ విగ్రహవరస్సౌందర్య భామామణీ !

కామేశ్వర్య సమూలవిగ్రహ వరశ్చిద్రూపిణీ ! ధీమణీ !

మంత్రాన్మూలక శక్తిరూప రమణీ ! సిడ్నీపురీ శారదా !! 840.

శా. యుక్తాయుక్తవివేచనాత్మక సదాలోక్యానుసక్తాకృత

ద్భావోద్భాసిత మానసాంతర దృశశ్శక్తిత్వ ప్రాభాసితా !

ఆత్మజ్ఞాన ప్రభావ భావన భవానందానుసంధాయితా !

భావజ్ఞా ! బహుప్రజ్ఞపూర్ణ విదితా ! సిడ్నీపురీ శారదా !! 841.

శా. జన్మప్రభృతి దేహ మానసిక ఖేదవ్యాధి నిర్వారిణీ !
సంసారభ్రమ మోహపాశ భవబంధన్మోక్ష ప్రాసాదినీ !
అజ్ఞానాద్భవ కామక్రోధ భవరోగఘ్నీ ! శుభాకారిణీ !
జ్ఞానానందఫలప్రసాద రమణీ ! సిడ్నీపురీ శారదా !! 842.

శా. భావోద్భూతక సృష్టిచక్ర నియత శ్శక్తిత్వ సంశోభినీ !
కాలాతీత గుణాన్వితాద్భుత యవస్థాచక్ర సంచాలినీ !
శ్రీ చక్రస్య భవస్యచక్ర వరవర్తిన్యాఖ్య ప్రఖ్యాతినీ !
కర్మశ్చక్రప్రవర్తనా న్నియమితా ! సిడ్నీపురీ శారదా !! 843.

(8-10-2007 సోమవారం భాద్రపద కృష్ణప్రదోషం)

*శ్లో. ఛందస్సారా శాస్త్రసారా మంత్రసారా తలోదరీ !*
*ఉదారకీర్తిరుద్దామవైభవా వర్ణరూపిణీ !!* *158*

శా. వేదాన్మంత్ర సునిశ్చితార్థ పరిశుద్ధబ్రహ్మ సద్భాసురా !
గాయత్ర్యాది సమస్తమంత్రసహిత శ్రీవిద్య సద్యద్వరా !
ఛందోమాత్రక వైఖరీవిదిత వాణీరూప విశ్వంభరా !
ఛందస్సార ప్రసార సారసధరా ! సిడ్నీపురీ శారదా !! 844.
(12-10-2007 శుక్రవారం శరన్నవరాత్రి మొదటిరోజు రాత్రి)

శా. విద్యానేక వివేకసార పరమాకారా ! ప్రభా భాసురా !
ధర్మాధర్మప్రవృత్తిమూల విమలద్విజ్ఞానదీపాంకురా !
చాతుర్వేద పురాణశాస్త్ర యధికారా ! శాస్త్రసారా వరా !
సర్వజ్ఞానప్రబోధ సద్గురువరా ! సిడ్నీపురీ శారదా !! 845.
(13-10-2007 శనివారం శరన్నవరాత్రి రెండవరోజు మధ్యాహ్నం)

శా. బీజాక్షర్య సుసంపుటీకృత మహామంత్రాధికారావరా !
పృథ్వ్యాకాశపరీతశక్తి సహిత స్సర్వస్వతంత్రామరా !
మంత్రాన్మూలక దైవతత్త్వ నియతా ! తన్మంత్రసారా ధరా !
వేదన్మంత్ర సుకీర్తితాద్గుణవరా ! సిడ్నీపురీ శారదా !! 846.
(13-10-2007 శనివారం శరన్నవరాత్రి రెండవరోజు రాత్రి)

శా. భూలోకాది చతుర్దశాభువన సంరక్షేణ దీక్షాకరీ !
సర్వస్సృష్టి ప్రధానకారణగుణాన్ ధారేణ దీప్తింకరీ !
సౌందర్యాన్విత సౌకుమార్య వరదేహాకార శోభంకరీ !
బ్రహ్మాండాది తలోదరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 847.

(14-10-2007 ఆదివారం శరన్నవరాత్రి మూడవరోజు మధ్యాహ్నం - దుర్గాసప్తశతిహోమం తర్వాత )

శా. సర్వోన్నత్య మహత్త్వకార్య కరణోత్సాహేతి శోభాన్వితా !
సంకీర్తేన సమస్తభోగ యశసంపద్వశ్య ప్రాసాదతా !
శ్రీ విద్యాచరణేన సత్కృత మహస్సంకల్ప కల్పాకృతా !
సర్వవ్యాప్త యుదారకీర్తి మహితా ! సిడ్నీపురీ శారదా !! 848.

(14-10-2007 ఆదివారం శరన్నవరాత్రి మూడవరోజు రాత్రి)

(15-10-2007 సోమవారం శరన్నవరాత్రి నాల్గవ రోజు రాత్రి ఇంటివద్ద అభిషేకం చేసుకోవడం వల్ల  గుడికి వెళ్లలేదు.)

శా. చంద్రార్కాగ్నిగుణాత్మకాకృత ఇడాపింగళ్యసౌషుమ్న్య త
ద్ధామాఖ్యాన్ వరయోగదర్శన ఘనశ్శక్తిప్రభా ప్రాభవా !
అత్యోన్నత్య ప్రభావ సత్త్వ విభవా ! యుద్ధామసద్వైభవా !
మోక్షజ్ఞానప్రదానకారణభవా ! సిడ్నీపురీ శారదా !! 849.

శా. గౌరశ్వేత సపీతవర్ణ విలసత్ దైవస్వరూపాన్మణీ !
ఆకారాది సమస్తవర్ణకలిత త్కావ్యాధిసారాగ్రణీ !
శబ్దస్పర్శరసాధిప్రేరణ గుణాలంకార శక్తిర్మణీ !
శాస్త్రాలంకృత వర్ణరూపిణీ ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 850.

(16-10-2007 మంగళవారం శరన్నవరాత్రి ఐదవరోజు రాత్రి)

శా. కర్మశ్చక్ర పరిభ్రమాయుత పునర్జీవంతు సంధాయినీ !
ప్రజ్ఞా ధీర్యవరోధమాత్రకృత మృత్యుత్తత్త్వ సంశోధినీ !
జన్మన్మృత్యు జరావితప్త జనవిశ్రాంతేతు ప్రాసాదినీ !
జ్ఞానాదేవతు ముక్తిమార్గ వరదా ! సిడ్నీపురీ శారదా !! 851.
(17-10-2007 బుధవారం శరన్నవరాత్రి ఆరవరోజు రాత్రి)

శా. బ్రహ్మజ్ఞానప్రధాన బోధమహిత శ్రుత్యాంతరా దర్శితా !
కేనప్రశ్నప్రబోధభావ ప్రతిపాద్యాలంకృతా శోభితా !
విజ్ఞానప్రతిబోధ్య సర్వశ్రుతిమత్ యుద్ఘుష్ట సంకీర్తితా !
సత్యంజ్ఞానమనంతబ్రహ్మ విదితా ! సిడ్నీపురీ శారదా !! 852.
(18-10-2007 గురువారం శరన్నవరాత్రి ఏడవరోజు రాత్రి)

శా. సాహస్రారక చక్రసంస్థిత ప్రభాభాస్వత్కళాచంద్రికా !
అద్వైతామృతవర్షమాత్ర మనసానందప్రసన్నాత్మకా !
సాదాఖ్యాదిక శాంత్యతీత సుకళా శోభాత్మకా ! దీపికా !
జ్ఞానానంద ప్రభావిభాసితకళా ! సిడ్నీపురీ శారదా !! 853.
(19-10-2007 శుక్రవారం శరన్నవరాత్రి ఎనిమిదవరోజు రాత్రి)

*శ్లో. గంభీరా గగనాంతస్థా గర్వితా గానలోలుపా !*

*కల్పనారహితా కాష్ఠాऽకాంతా కాంతార్ధవిగ్రహా !!* 160

శా. యావాఙ్మానసగోచరాద్భుత మహత్త్వత్తత్త్వధీరావరా !

జ్ఞానైశ్వర్యబలాతివీర్య శుభలక్షణ్యేన సద్భాసురా !

కాలాతీత గుణాన్వితాకృత పరబ్రహ్మాత్మకా ధీవరా !

గంభీరా ! పరిపూర్ణ సద్గుణవరా ! సిడ్నీపురీ శారదా !! 854.

(20-10-2007 శనివారం శరన్నవరాత్రి తొమ్మిదవరోజు మధ్యాహ్నం)

శా. దేహాంతర్య స్వయంప్రకాశ దహరాకాశేన సద్వాసితా !

భూతాకాశ పరీత శోభిత పరాకాశే సదా వాసితా !

సూక్ష్మోన్నత్య సులక్షణాది గగనాంతస్థా ! మహద్వ్యాపితా !

హ్రీంకారాకృత సర్వదైవ వినుతా ! సిడ్నీపురీ శారదా !! 855.

(20-10-2007 శనివారం శరన్నవరాత్రి తొమ్మిదవరోజు రాత్రి)

శా. సృష్టిత్పాలన రాజసాత్మక మహోత్సాహేన యానందితా !

ఏకచ్ఛత్రపదాధికార మహితశ్శక్తిత్వ సంశోభితా !

స్వాధిష్ఠానసరోజ మధ్యనిలయా ! మాహేశ్వరాలింగితా !

సర్వానుగ్రహ గర్వితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 856.

(21-10-2007 ఆదివారం శరన్నవరాత్రి పదవరోజు మధ్యాహ్నం)

శా. గంధర్వాద్యమరస్య గానమహిమోద్దీపేన యాహ్లాదయా !
సామావిష్కృత రాగమోహిత మహానందానుభావాన్మయా !
వీణావేణుమృదంగవాద్య మధురాలాపాన్విలాసాన్మయా !
యోగీన్మానస గానలోలుప మయా ! సిడ్నీపురీ శారదా !! 857.

(21-10-2007 ఆదివారం శరన్నవరాత్రి పదవరోజు మధ్యాహ్నం ఉపన్యాసంలో)

శా. పాంచద్భౌతిక వాసనాన్మిళిత మాయాజాలకా రాహితా !
కాలాంతప్రళయేన కర్మచరితజ్జీవాన్ సమాశ్వాసితా !
సత్సంకల్ప ప్రకల్పనాద్భుత మహత్కార్యాణి ప్రోత్సాహితా !
వైకల్పాకృత కల్పనారహితయా ! సిడ్నీపురీ శారదా !! 858.

శా. కాలాకాశ ప్రమాణలక్షణ కళామాత్రేణ ద్విరూపకా !
వ్యోమాత్మాకృత భీమనామ పరమేశ్వర్యానురాగాత్మకా !
విశ్వస్యోపరతేతి శక్తిమహితా ! కాష్ఠా ! ప్రతిష్ఠాత్మకా !
గమ్యాగమ్య సుగమ్యరమ్య చరితా ! సిడ్నీపురీ శారదా !! 859.

శా. సంసారోద్భవ దుఃఖతాప ఘనపాపాన్నాశ శక్త్యాన్వితా !
కామక్రోధరజోగుణోద్భవ తమోలక్షణ్య నాశంకృతా !
బ్రహ్మజ్ఞానవిచింత్య యోగిమనసోల్లాసా ! యకాంతాద్భుతా !
భక్తాభీష్ట యనుగ్రహాకృతనుతా ! సిడ్నీపురీ శారదా !! 860.

శా. మాహేశస్య ప్రియానురాగభర వామార్ధేన సంశోభితా !
సౌందర్యాన్విత దేహభాగ సదసత్ విజ్ఞానభాసాకృతా !
విశ్వవ్యాపిత శక్తితత్త్వ మహితా ! కాంతార్థ సద్విగ్రహా !
మాతాతత్త్వ మహత్త్వ సత్త్వసహితా ! సిడ్నీపురీ శారదా !! 861.

(25-10-2007 గురువారం ఆశ్వయుజపౌర్ణమి అభిషేకం)

*శ్లో: కార్యకారణనిర్ముక్తా కామకేళితరంగితా !*

*కనత్కనకతాటంకా లీలావిగ్రహధారిణీ !!* 161

శా. కార్యోన్మూల మహద్యహంకృత ప్రవృత్తిర్నాశ శక్తీశ్వరీ !
సూక్ష్మద్దేహవిలీన కారణశరీరాంతర్య దీప్తింకరీ !
సంకల్పాన్విత కార్యకారణ వినిర్ముక్తా ! ప్రభావాత్కరీ !
చైతన్యాత్మక శుద్ధసత్త్వ రమణీ ! సిడ్నీపురీ శారదా !! 862.

శా. సృష్టిత్కామన భావనామయ మహాకామేశ రాగాయితా !
ప్రౌఢక్రీడ విలాస మాత్ర జగతీ సత్పాలనా దీక్షితా !
జీవేశ్వర్య సమైక్యభాసవర సాహస్రారపద్మస్థితా !
కామత్కేళి తరంగితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 863.

(26-10-2007 శుక్రవారం)

శా. దివ్యత్కాంతి విరాజమాన యనలార్కశ్చంద్ర శోభాత్మకా !
శబ్దస్తేజతరంగసంగ భవభంగత్తుంగ శక్త్యాత్మకా !
విశ్వప్రేమయుతా ! కనత్కనకతాటంకా ! ప్రసన్నాత్మకా !
చైతన్యాన్విత సత్త్వరూపలతికా ! సిద్ధీపురీ శారదా !! 864.

శా. విశ్వస్సృష్టి విధానకేళి జనితద్దేహప్రకాశాన్మణీ !
దుష్టశ్శిక్షణ కార్యకారణ మహల్లీలార్థ ధీరన్మణీ !
నైష్కర్మ్యాన్విత శుద్ధసత్త్వ సమతత్త్వల్లీల సాకారిణీ !
లీలావిగ్రహధారిణీ ! శుభగుణీ ! సిద్ధీపురీ శారదా !! 865.

(2-11-2007 శుక్రవారం)

*శ్లో. అజా క్షయవినిర్ముక్తా ముగ్ధా క్షిప్రప్రసాదినీ !*

*అంతర్ముఖసమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా !!* 162

శా. ఆద్యంతస్థితి లక్షణారహితయా ఆత్మస్వరూపాత్మకా !
శుద్ధస్సత్త్వ ప్రసిద్ధభావ సహిత స్సర్వజ్ఞ ప్రజ్ఞాత్మకా !
జన్మజ్జీవన షడ్వికారరహిత స్సర్వాంతరాయాత్మకా !
సృష్టిత్కల్ప యతీత ధీయుత యజా ! సిడ్నీపురీ శారదా !! 866.

శా. జాతాన్రాహిత లక్షణాకృతయుతా ! నాశాన్వినాశాధృతా !
విజ్ఞానప్రతిభాసమాన మహితస్సత్త్వ స్వరూపాన్వితా !
సత్యత్కీర్తి ప్రభాసితా ! క్షయవినిర్ముక్తా ! ప్రసిద్ధాకృతా !
నిత్యానంద సురూప తత్త్వవిదితా ! సిడ్నీపురీ శారదా !! 867.

శా. సత్యస్సుందర మోహనాకృత సుధాహాసా విలాసాన్మయీ !
మాహేశ్వర్య మనోహరాధృత మనోల్లాసానుభాసాన్మయీ !
సృష్టిత్పుష్టిప్రభావకారణ మహత్త్వత్పూర్ణ శక్తిర్మయీ !
ముగ్ధా ! షోడశవర్షశోభిత మయీ ! సిడ్నీపురీ శారదా !! 868.

శా. ఆరాధ్యేన సమస్తభోగసుఖ సంపద్యేవ ప్రాసాదినీ !
జిజ్ఞాసాన్విత యోగిపుంగవ మనోభీష్టాన్ సదా దాయినీ !
కారుణ్యామృతవర్ష సత్వరప్రద క్షిప్రప్రసాదాన్మణీ !
సర్వాభీష్టద తత్క్షణాత్ ! వరఖనీ ! సిడ్నీపురీ శారదా !! 869.

(7-11-2007 బుధవారం ఆశ్వయుజ కృష్ణప్రదోషం ఆభిషేకం)

శా. అంతర్ధ్యాన సమైక్యభావిత యహంబ్రహ్మోస్మి సంభావితా !
షట్చక్రాన్విత నాడిమండల నియంతృత్వ ప్రకాశాకృతా !
నైశ్చల్యాకృత దీపభాసిత మనస్యాంతర్ముఖాదీన్ సమా
రాధ్యా ! సాధ్యసుభక్తియోగ వినుతా ! సిడ్నీపురీ శారదా !! 870.

శా. బాహ్యాద్యైహిక భేషజాన్మిళిత యారాధ్యేన నద్వశ్యయా !
చాంచల్యాయుత చిత్తవృత్తికృత సంసేవాన్ వృథాసక్తయా !
శ్రద్ధాహీన ప్రబుద్ధిబద్ధ జనయా బాహిర్ముఖా దుర్లభా !
భక్తిర్మాత్ర ప్రసన్నభావ సులభా ! సిడ్నీపురీ శారదా !! 871.

(9-11-2007 శుక్రవారం)

*శ్లో. త్రయీ త్రివర్గనిలయా త్రిస్థా త్రిపురమాలినీ !*
*నిరామయానిరాలంబాస్వాత్మారామాసుధాసృతిః !!* 163

శా. ఋక్సామా యజువేదసార మహితద్విజ్ఞాన కాంతిర్మయీ !
అగ్నిర్వాయు దివాకరాధృత ప్రభాకారాధి తేజన్మయీ !
త్రివ్యాహృత్ సమతత్త్వ శక్తిసహిత త్రైలోక్య కీర్తిర్మయీ !
శ్రీమద్వాగ్భవబీజరూపక త్రయీ ! సిడ్నీపురీ శారదా !! 872.

శా. ధర్మార్థాధిక కామసంయుత మహత్కార్యేణ సంప్రీతయా !
త్రైకాలాత్మక కార్యకారణ గుణాభాసాన్ ప్రకాశాన్మయా !
ఓంకార ప్రణవాక్షరాస్థిత మహద్విజ్ఞాన ప్రజ్ఞాలయా !
సత్త్వద్రాజతమ స్త్రివర్గనిలయా ! సిడ్నీపురీ శారదా !! 873.

శా. తారా మధ్యమ మంద్రనామ త్రితయస్థానే సదాసుస్థితా !
త్రైమూర్త్యాది సమస్తదేవ ఘనమంత్రశ్శక్తి సంపూర్ణతా !
జ్యోతిస్త్రిణి ప్రభావిభాసిత పరబ్రహ్మ ప్రభావాన్వితా !
త్రిస్థా ! సుస్థిరసత్త్వతత్త్వ సహితా ! సిడ్నీపురీ శారదా !! 874.

శా. స్థూల సూక్ష్మక కారణాకృత పురామాలాన్ సదాధారిణీ !
శ్రీచక్రస్య దశారచక్ర యధిదైవతత్త్వ సంచారిణీ !
అజ్ఞానస్తిమిరాపహార ఘనరశ్మిన్మాల ప్రఖ్యాతినీ !
మాతా ! త్రైపురమాలినీ ! యమలినీ ! సిడ్నీపురీ శారదా !! 875.

(16-11-2007 శుక్రవారం)

శా. శారీరాశ్రయ రోగలేశరహిత న్నిత్యప్రకాశాన్మయా !
ఆత్మజ్ఞానప్రమోదమోద మనసానందానుభావాన్మయా !
సర్వస్సృష్టి సమత్వపాలన కళాపారీణతా తన్మయా !
విశ్వద్వంద్య నిరామయా ! శుభమయా ! సిడ్నీపురీ శారదా !! 876.

శా. విశ్వాధార సమర్ధ సార్ధక మహత్వశ్శక్తి సంపూర్ణతా !
పాంచభౌతికదేహ సంయుత గుణజ్జీవాన్ సదారక్షితా !
దృశ్యాదృశ్య విభూతి తాత్త్విక నిరాలంబా ! ప్రభాభాసితా !
సర్వాధార ప్రధానకారణయుతా ! సిడ్నీపురీ శారదా !! 877.

శా. సర్వజ్జీవ హృదంతరాళ విహారానందానుభావారమా !
మూలాధార సహస్రపద్మ చలితశ్శక్తిత్వ శోభారమా !
ఆత్మాధార మహేశమానస సరాగాధీర ప్రేమాసుమా !
స్వాత్మారామ ప్రమోదమోద పరమా ! సిడ్నీపురీ శారదా !! 878.

శా. సౌషుమ్న్యాద్గత గ్రంధిభేదకచరాన్ సాహస్రపద్మాంతరా
శ్శీతాంశుద్యుతిమండలాన్ స్రవసుధాధారాభి సద్వర్షయా !
తద్ధారామృతపానయోగి మహదానందానుభావాత్మయా !
బ్రహ్మానంద సుధాస్పృతీ ! వరధృతీ ! సిడ్నీపురీ శారదా !! 879.

(23-11-2007 శుక్రవారం)

*శ్లో. సంసారపంకనిర్మగ్నసముద్ధరణపండితా !*

*యజ్ఞప్రియా యజ్ఞకర్త్రీ యజమానస్వరూపిణీ !!* *164*

శా. సమ్యక్సారక లక్షణాధృత మహాదుఃఖాన్వితాకార త
దృజ్ఞానాంధతమఃపరీత ఘనపాపస్తాప సంవేశితా !
సంసారధ్ఘనపంకమగ్నజనతా యుద్ధారణాపండితా !
విజ్ఞానాన్విత సత్త్వతత్త్వ మహితా ! సిద్ధీపురీ శారదా !! 880.

(24-11-2007 శనివారం కార్తీకపౌర్ణమి అభిషేకం)

శా. లోకక్షేమప్రయోజనార్థకృత సత్కార్యేణ సంతుష్టయా !
దేవాన్భూతమనుష్య బ్రహ్మపితరద్యజ్ఞాని ప్రోత్సాహయా !
కర్మజ్ఞానప్రభావ సంభరిత యాగానేన సంప్రీతయా !
బ్రహ్మాద్యజ్ఞప్రియా ! దయారసమయా ! సిద్ధీపురీ శారదా !! 881.

శా. యజ్ఞాన్ సర్వప్రభుత్వభోక్త కరణాత్త్వాభావ శక్తీశ్వరీ !
సృష్టిర్యాగకృతాన్ మహేశ్వర మనోవాసాధి సర్వేశ్వరీ !
విశ్వత్పాలన లాలనాయుత సమర్థా ద్యజ్ఞకర్త్రీశ్వరీ !
జీవాన్రక్షణ యజ్ఞకర్త్రి ! రమణీ ! సిద్ధీపురీ శారదా !! 882.

శా. యజ్ఞం యాజన భేదరాహిత క్రతుస్సంరక్ష దీక్షామణీ !
లోకక్షేమహితార్థ యజ్ఞకరణా స్సంకల్ప రూపాగ్రణీ !
దైవప్రీతికృతా త్క్రతుర్నియమితానందా సుధీరాగ్రణీ !
యజ్ఞస్యాద్యజమానరూపిణి మణీ ! సిద్ధీపురీ శారదా !! 883.

(30-11-2007 శుక్రవారం)

*శ్లో: ధర్మాధారా ధనాధ్యక్షా ధనధాన్యవివర్ధనీ !*

*విప్రప్రియా విప్రరూపా విశ్వభ్రమణకారిణీ !!* *165*

శా. జీవశ్శ్రేయ విధిర్విధాన నియమాధారా ప్రధానాకరా !
యద్యద్రక్షతి తత్సురక్షిత ఘనశ్శక్తిప్రభావాత్మరా !
వేదశ్శాస్త్రప్రణీత సాత్త్విక సుసంపన్నాధిభావార్ధ ధ
ర్మాధారా ! వసుధాసురాధివినుతా ! సిడ్నీపురీ శారదా !! 884.

శా. యక్షాధ్యక్ష సమస్త సంపద నియంత్రాధి ప్రభావా ధనా
ధ్యక్షా ! బ్రహ్మవిదిత్వ విద్య విమలద్విజ్ఞానప్రజ్ఞా ధనా
ధ్యక్షా ! సత్త్వగుణాధితత్త్వసహిత స్సారస్యతా ధనా
ధ్యక్షా ! దక్షసురక్ష దీక్షమహితా ! సిడ్నీపురీ శారదా !! 885.

శా. జీవజ్జీవనదోహదాద్గుణ మహాభూతాని సంవర్ధనీ !
విశ్వశ్శ్రేయ సమత్వపాలన కృతోల్లాసానుభావాన్మణీ !
అంతశ్శోధన ప్రక్రియేన తవ తత్త్వజ్ఞత్వ ప్రాజ్ఞాత్మికా
సంపత్ధాన్యవివర్ధనీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 886.

శా. బ్రహ్మజ్ఞానవిదుత్తమోత్తమ మనోభావాన్విలాసప్రియా !
వేదశ్శాస్త్రప్రణీత ప్రజ్ఞసహిత త్వత్ధ్యాన సంభావయా !
సత్త్వస్సద్గుణ సంపదాధికయశ ద్విప్రప్రియా ! ధీమయా !
శాంతం సత్య సమత్వ శోభితమయా ! సిడ్నీపురీ శారదా !! 887.

శా. ధ్యానాద్యజ్ఞ సుకర్మణాధృత మహాయోగీశ్వరాభాసయా !
నిత్యం జంగమతీర్థరూప జగతద్దైవోత్తమాకారయా !
విజ్ఞానాన్వితయా ! తపోనియమయా ! బ్రాహ్మీమయా రూపయా!
తత్త్వస్సాధక విప్రరూప ! సదయా ! సిడ్నీపురీ శారదా !! 888.

శా. బ్రహ్మాండాది సమస్తవిశ్వ సృజనస్థిత్యంత కాలాన్మణీ !
విశ్వత్కారణ పద్మనాభ చలనశ్శక్తిస్వరూపాగ్రణీ !
భూతాంతర్య సదాచరేణ వరలక్షణ్యాత్వ ధీరన్మణీ !
విశ్వభ్రామణకారిణీ ! వరమణీ ! సిడ్నీపురీ శారదా !! 889.

(7-12-2007 శుక్రవారం కార్తీక కృష్ణప్రదోషము - ఆలయంలో విద్యుత్తు లేదనీ, అభిషేకం ఉండదనీ, పూజ కూడా వెలుగుండగానే చేసేస్తున్నామనీ చెప్పడంతో - ఇంట్లోనే లలితాసహస్రనామస్తోత్రం చదివి చెప్పినవి.)

*శ్లో. విశ్వగ్రాసా విద్రుమాభా వైష్ణవీ విష్ణురూపిణీ !*
*అయోని ర్యోనినిలయా కూటస్థా కులరూపిణీ !!* *166*

శా. కాలాంతప్రళయేన సర్వజగతీ త్వత్కుక్షి సంరక్షయా !
తద్రక్షాద్భువనాని సర్వ పునరుజ్జీవేతి కారుణ్యయా !
సృష్ట్యాతీత యమోఘ శక్తియుత బ్రహ్మాండాని సత్వాలయా !
విశ్వగ్రాస ! మహత్త్వ తత్త్వనిలయా ! సిడ్నీపురీ శారదా !! 890.

శా. శోభాపూరిత యర్కకాంతి యతులస్తేజశ్శరీరాప్రభా !
సృష్ట్యాద్య ప్రతిభాసమాన యరుణద్వర్ణస్సువర్ణానిభా !
తామ్రాద్యాది సమస్తవర్ణమిళితా యావిద్రుమాభా ! శుభా !
సృష్టిల్లీల వినోదవర్ణసహితా ! సిడ్నీపురీ శారదా !! 891.

శా. దుష్టద్దైత్యవినాశ యాయుధధరా ! ధీరాన్వితా జిష్ణవీ !
సర్వజ్జీవసమత్వపాలన కృపాపారీణతా శాంభవీ !
విశ్వవ్యాపిత సర్వశక్తిసహిత స్సంపత్ప్రదా వైష్ణవీ !
బ్రహ్మజ్ఞాన ప్రభావపూర్ణ రమణీ ! సిడ్నీపురీ శారదా !! 892.

శా. విశ్వవ్యాపక సృష్టికారక యనంతశ్శక్తి నారాయణీ !
దుర్గా కాళి భవాని శ్రీహరి చతుర్ధాభిన్న రూపాన్మణీ !
మాహేశస్య యుపాసనామహిత యర్ధాంగాన్విరాజన్మణీ !
పుంరూపాధృత విష్ణురూపిణి ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 893.

(14-12-2007 శుక్రవారం)

శా. జన్మాన్ రాహిత లక్షణాకృత సదా సత్యస్వరూపాత్మకా !
ఉత్పత్తి స్థితిభావ రాహిత జగస్సృష్టి ప్రభావాత్మకా !
విశ్వోత్పత్తి సువృత్తిపాలన దయాదృష్టి ప్రసారాత్మకా !
ధీరాకార యయోనితత్త్వ లతికా ! సిడ్నీపురీ శారదా !! 894.

శా. విశ్వోత్పత్తి విధానకారణ ప్రధానత్తత్త్వ ప్రజ్ఞామయా !
సర్వస్సిద్ధిప్రదాఖ్య చక్రనిలయన్మాహేశ రాగాలయా !
సృష్టిత్కర్తృ సమర్థశక్తి సహిత బ్రహ్మాండ సత్త్వాలయా !
జీవాన్ పాలనశక్తి యోనినిలయా ! సిడ్నీపురీ శారదా !! 895.

శా. శ్రీ మద్వాగ్భవ కామరాజ ఘనశక్తిః కూట సంవాసితా !
సాక్షీభూత సమస్తజీవ హృదయాంతర్యేణ సద్భాసితా !
సత్యస్సాత్త్విక యాత్మతత్త్వ యచలానందే సదా శోభితా !
కూటస్థా ! కరుణాంతరంగ మహితా ! సిడ్నీపురీ శారదా !! 896.

శా. మూలాధార సహస్రచక్రయుత సౌషుమ్న్యాంతరావాసినీ !
విద్యాజన్మ సువంశకారణ గుణాకారే సదా శోభినీ !
కౌళాచారపరాయణాధృత మహాయోగేశ్వరాకారిణీ !
విజ్ఞానాకులరూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 897.

(21-12-2007 శుక్రవారం)

*శ్లో. వీరగోష్ఠీ ప్రియా వీరా నైష్కర్మ్యా నాదరూపిణీ !*

*విజ్ఞానకలనా కల్యా విదగ్ధా బైందవాసనా !!* 167

శా. దుష్టద్దైత్యవిమర్దనోత్సుక మహావీరత్కథాన్ ప్రీతయా !

శ్రీవిద్యాచరణేతి యోగిజనతా సంభాషణోల్లాసయా !

బ్రహ్మజ్ఞాన సదారమేతి ఘనవీరాన్ గోష్ఠి శ్రావ్యప్రియా !

వేదాంతశ్రుతిగోష్ఠి సత్క్రియప్రియా ! సిడ్నీపురీ శారదా !! 898.

(23-12-2007 ఆదివారం మార్గశిరపౌర్ణమి అభిషేకం)

శా. రక్తాక్షాన్ మహిషాసురాది ఘనదైత్యన్నాశ ధీరాచరా !

ధర్మాన్ రక్షణ తత్పరాధృత పరాక్రమ్య స్వరూపావరా !

శ్రీచక్రార్చనయోగిపుంగవ హృదంతర్యే సదా భాసురా !

వీరా ! శూరప్రభావ సారసధరా ! సిడ్నీపురీ శారదా !! 899.

శా. కామ్యత్కారణ భోగసాధన క్రియాకర్తృత్వ రాహిత్యయా !

సృష్టిస్థితిలయకార్య కారణగుణాన్ నిర్లేపనా చింతయా !

లీలామాత్ర సమస్తవిశ్వనియతాన్ సంరక్షదీక్షామయా !

నైష్కర్మ్యా ! పరమార్థధర్మనిలయా ! సిడ్నీపురీ శారదా !! 900.

శా. అవ్యక్తాత్మకశక్తిరూప బహిరః వ్యక్తాత్మకా రూపిణీ !

ఆనందాకృత తత్త్వసంయుత యనాహతాబ్జ సంవాసినీ !

శబ్దఃపూర్వక భావభావిత మనోప్రజ్ఞాన విద్వన్మణీ !

జ్ఞానాన్దర్శిత నాదరూపిణి మణీ ! సిడ్నీపురీ శారదా !! 901.

(28-12-2007 శుక్రవారం)

శా. సృష్టిజ్ఞానపదార్థవిజ్ఞత సువిద్యాకార ప్రజ్ఞాననా !
బ్రహ్మజ్ఞానసురూప విద్వదధిక స్సద్యోగతా భావనా !
బ్రహ్మానంద సుధారసామృత సదా పానాభి సత్కామనా !
విజ్ఞానాత్కలనా ! మహేశలలనా ! సిడ్నీపురీ శారదా !! 902.

శా. జాగ్రుత్కాలిక ప్రజ్ఞసంయుత మహద్విజ్ఞానభావాత్కళా !
బ్రహ్మాండాత్పరివేష్ఠతాద్భుత ఘనప్రజ్ఞాప్రభావాత్కళా !
చాతుష్షష్ఠికళాధినైపుణీ గుణాలంకార శోభత్కళా !
కల్యా ! చిత్కళ భాసమానస కళా ! సిడ్నీపురీ శారదా !! 903.

శా. నైపుణ్యాన్విత కార్యనిర్వహణ చాతుర్యాత్మకా శోభితా !
యోగఃకర్మసుకౌశలాధృత గుణాలంకార సద్భాసితా !
సృష్టిత్కార్య సమర్ధనిర్వహణ సంభారా విదగ్ధాకృతా !
సత్కార్యాచరణాది ప్రజ్ఞచతురా ! సిడ్నీపురీ శారదా !! 904.

శా. బ్రహ్మస్థాన మహాసనాధివసితా ! మాహేశ సల్లాలనా !
బ్రహ్మాండాది సమస్తసృష్టిచలిత త్కేంద్రత్వ సింహాసనా !
శ్రీ చక్రాంతర మధ్యసుస్థిత ప్రపూర్ణశ్శక్తి తత్త్వాసనా !
సాహస్రారక బైందవాసన ఘనా ! సిడ్నీపురీ శారదా !! 905.

(4-1-2008 శుక్రవారం)

*శ్లో: తత్త్వాధికా తత్త్వమయీ తత్త్వమర్థస్వరూపిణీ !*
*సామగానప్రియా సౌమ్యా సదాశివ కుటుంబినీ !!* *168*

శా. చాతుర్వింశతిలక్షణాకృత జగత్సంరక్షదీక్షాధికా !
బ్రహ్మాండశ్శతకోటివిస్తర మహత్త్వత్తత్త్వ ప్రజ్ఞాధికా !
బ్రహ్మత్తత్త్వ యతీత శక్తిసహిత స్సర్వజ్ఞ తత్త్వాధికా !
విశ్వవ్యాప్త సమర్థశక్తిమహితా ! సిడ్నీపురీ శారదా !! 906.

శా. ప్రాచుర్యార్థ సులక్షణాన్విత వికారార్థ ప్రభావాన్మయీ !
బాహిత్తత్త్వ విసర్జనార్గత తదీయాంతర్య శోభామయీ !
తద్భావ ప్రతిభాసమాన విమలద్విజ్ఞానదీప్తిర్మయీ !
బ్రహ్మత్తత్త్వమయీ ! సదాశివమయీ ! సిడ్నీపురీ శారదా !! 907.

శా. జీవబ్రహ్మ సబంధలక్షణ నిబద్ధద్వాక్య చిద్రూపిణీ !
ఆనందాకృత బ్రహ్మరూప సకలజ్జీవే సదావాసినీ !
సోహంబ్రహ్మవిదేతి వేదవిదిత ద్విజ్ఞానచింతామణీ !
తత్త్వం సార్థకరూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 908.

(5-1-2008 శనివారం మార్గశిర కృష్ణప్రదోషం - ఇదే రోజున హనుమాన్ అభిషేకం కూడా రావడం వల్ల శారదాదేవి అభిషేకం 6-1-2008 ఆదివారం ఉదయం చెయ్యడం జరిగింది. అప్పుడు లలితాసహస్రనామపూజ అయ్యాక చెప్పినవి. )

శా. సుహృద్భావన రాగసంయుత సుగానానంద సంప్రీతయా !
హంసస్సోహ మహత్త్వతత్త్వ విదితద్విజ్ఞాన తేజోమయా !
సర్వజ్జీవహృదంతరాళవిహరత్ ప్రేమానురాగామయా !
సామాద్గాయన సుప్రియా ! శుభమయా ! సిడ్నీపురీ శారదా !! 909.

శా. తారాకాంతి సుశోభితాన్విత శశాంకామండలాద్భాసితా !
సోమేశార్ధశరీరభాసిత జగత్పాలాధి దివ్యాకృతా !
సోమాఖ్యాల్లత శోభమాన లసితద్యజ్ఞాన్ సుసంరక్షితా !
సోమ్యా ! సౌమ్య సుగమ్యలక్షణయుతా ! సిడ్నీపురీ శారదా !! 910.

శా. అశ్వారూఢ ప్రసిద్ధ శ్యామలయుతా మాహేశ సద్రూపిణీ !
గాయత్ర్యాది ప్రధానమంత్రవినుతా ! యాధ్యాత్మికాకారిణీ !
బ్రహ్మాత్మైక్య సదాశివస్య సకుటుంబిన్యాఖ్య ప్రఖ్యాతినీ !
మాహేశ్వర్య మనోనురాగరమణీ ! సిడ్నీపురీ శారదా !! 911.

(11-1-2008 శుక్రవారం)

*శ్లో: సవ్యాపసవ్యమార్గస్థా సర్వాపద్వినివారిణీ !*

*స్వస్థా స్వభావమధురా ధీరా ధీరసమర్చితా !!* *169*

శా. సత్త్వాచారతమోప్రధాన సమయా వామావిధానాన్నుతా !
మూలాధారగతా సహస్రకమలాపర్యంత సంచారితా !
శ్రీ చక్రాన్నవయాకృతార్చన వరద్వైవిధ్య సంపూజితా !
యాసవ్యా యపసవ్య మార్గవిదితా ! సిడ్నీపురీ శారదా !! 912.

శా. ఆధివ్యాధియుతాన్ వివేకరహితజ్జీవాన్ సదా రక్షిణీ !
కష్టాన్నష్టనికృష్టనిష్ఠితయుతా ద్దుఖార్తి నిర్వారిణీ !
విశ్వప్రేమప్రణాళికానియత జీవానంద దీక్షామణీ !
సర్వాపద్వినివారిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 913.

శా. సత్సాంగత్య లభత్వ సత్త్వమనస స్థిత్యత్వ సంశోభితా !
రాగద్వేషవిమోహదుఃఖరహితా ! నైశ్చల్యచిత్తాకృతా !
అంతర్యాంతరసుస్థితా శ్రుతిస్మృతిర్విజ్ఞానదీపాకృతా !
స్వస్థా ! నిస్తులవైభవాధృతనుతా ! సిడ్నీపురీ శారదా !! 914.

శా. నైర్మల్యాత్మక చిత్తవృత్తిసహిత స్సద్భావప్రాభాకరా !
తద్వీక్ష్యద్వరభాషణా కరుణధారాపూర ధీరావరా !
సర్వజ్జీవహృదంతరాళ విహరద్భావోత్సుకా భాసురా !
జ్ఞానావిష్కృత సుస్వభావమధురా ! సిడ్నీపురీ శారదా !! 915.

శా. ధైర్యోదారసమన్వితాధృత మహత్త్వశ్శక్తిశోభావరా !
వీరశ్శౌర్యపరాక్రమాన్విత బలస్సంపన్న సర్వేశ్వరా !
విజ్ఞానాత్మక వాక్సుధామహిత సౌజన్యాకృతా ధీవరా !
ధీరా ! సారస సద్గుణాకరవరా ! సిడ్నీపురీ శారదా !! 916.

శా. ధైర్యస్థైర్య గుణాకరాధృత మహావీరేణ సంపూజితా !
అంతర్జ్ఞానప్రభావ మోదభరితాన్ యోగేన సంకీర్తితా !
అద్వైతప్రతిభా ప్రభావ ఘనవిజ్ఞానేన సంసేవితా !
సత్యర్ధీరసమర్చితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 917.

(18-1-2008 శుక్రవారం)

*శ్లో. చైతన్యార్ఘ్యసమారాధ్యా చైతన్యకుసుమప్రియా !*
*సదోదితా సదాతుష్టా తరుణాదిత్యపాటలా !!* *170*

శా. ధర్మజ్ఞానప్రపూర్ణచేతన మహాయోగీశ్వరారాధయా !
విజ్ఞానామృత యర్ఘ్యపాద్య విమలాచమ్యేన సంప్రీతయా !
సోహంభావ ప్రభావితాన్విత హృదంతర్యేణ సంపూజయా !
చైతన్యార్ఘ్యసమర్చితా ! గిరిసుతా ! సిద్ధీపురీ శారదా !! 918.

శా. సత్యాహింస వివేక ధ్యాన నియమా దాక్షిణ్య క్షమ్యాత్తప
శ్చైతన్యధృత గంధసంభరిత నిశ్చైతన్య త్వత్సేవ్యయా !
ఆత్మజ్ఞానప్రపూర్ణ హృన్మనసపుష్పాద్యేన సంహ్లాదయా !
చైతన్యాత్కుసుమేన పూజనప్రియా ! సిద్ధీపురీ శారదా !! 919.

(22-1-2008 మంగళవారం పుష్యపౌర్ణమి అభిషేకం)

శా. బాలార్క(ప్రతిభాసమాన యతులస్తేజస్వరూపాన్వితా !
బ్రహ్మజ్ఞానప్రభావితస్య దశమస్థానే సదా సుస్థితా !
త్వద్భక్త్యాన్ హృదయాంతరంగ ఘనదీప్తిర్వ్యాప్త సంశోభితా !
భావన్మాత్ర సదోదితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 920.

శా. నిత్యానందప్రభాస యోగిహృదయాంతర్యే సదా తిష్ఠయా !
సర్వజ్జీవ యభీష్టసిద్ధిద గుణాలంకార సంతుష్టయా !
సౌజన్యత్వరిపూర్ణ శోభిత బుధావాసాన్ సదాతుష్టయా !
నిత్యస్సత్యసుతృప్తమానస మయా ! సిడ్నీపురీ శారదా !! 921.

శా. గౌరశ్వేత సమిశ్రవర్ణకలిత స్తేజస్వ శోభత్కళా !
సద్యద్యౌవన యర్కవర్ణ మహిత ప్రాభాసితాంతర్కళా !
సర్వశ్చేతన కారణాఖ్య తరుణాదిత్యాద్వరాత్ పాటలా !
భక్తానుగ్రహ తత్త్వవర్ణ సకలా ! సిడ్నీపురీ శారదా !! 922.

(25-1-2008 శుక్రవారం)

*శ్లో: దక్షిణాదక్షిణారాధ్యా దరస్మేరముఖాంబుజా !*

*కౌళినీ కేవలా౽నర్ఘ్యకైవల్యపదదాయినీ !!* *171*

శా. యజ్ఞస్సత్ఫలదాన ఋత్విక మహోధీరేణ సంపూజ్యయా !
సౌషుమ్న్యోర్ధ్వగమనాధిశోభిత ఇడాపింగళ్య ప్రఖ్యాతయా !
సౌజన్యాకృత దక్షిణాధ్వర యదక్షిణ్యాస్సమారాధ్యయా !
జ్ఞానా౽జ్ఞానసమానవంద్య సదయా ! సిద్ధీపురీ శారదా !! 923.

శా. యాచిన్మందసుహాసభాసిత ముఖాంభోజాత శోభాయుతా !
బ్రహ్మజ్ఞాన వికాసలాస్య విలసత్ పూర్ణేందుబింబాకృతా !
భక్తానుగ్రహ దీక్షదక్ష కరుణాపాంగాని సద్వీక్షతా !
శోభస్మేరముఖాంబుజా ! యచలజా ! సిద్ధీపురీ శారదా !! 924.

శా. శక్తీశ్వర్యసమాగమాకృత కులజ్ఞానప్రసారాత్కళా !
మూలాధార సహస్రచక్రయుత శక్తిర్మార్గ భాసాత్కళా !
ఏకంబ్రహ్మపరాత్పరాకృత ఘనజ్ఞానప్రభావాత్కళా !
కౌళిన్యాద్వరకేవలా ! శుభకళా ! సిద్ధీపురీ శారదా !! 925.

శా. జన్మానేక పరంపరాకృత పరన్మోక్షార్థసంధాయినీ !
జ్ఞానాదేవతుసాధ్య సుస్థితి భవత్కారుణ్యప్రాసాదినీ !
బ్రహ్మానంద వరప్రదాయిని ! సుసంకీర్తేన యానర్ఘ్యయా
కైవల్యత్పదదాయినీ ! సురమణీ ! సిద్ధీపురీ శారదా !! 926.

(1-2-2008 శుక్రవారం)

*శ్లో. స్తోత్రప్రియా స్తుతిమతీ శ్రుతిసంస్తుతవైభవా !*

*మనస్వినీ మానవతీ మహేశీ మంగళాకృతిః !!* *172*

శా. వేదాంతోక్త ప్రపత్తి ప్రార్థన నమస్కారాది భక్తిప్రియా !

బ్రహ్మజ్ఞాన ప్రభావపూర్ణ త్రిశతీ సాహస్ర నామప్రియా !

శాస్త్రాధ్యాయన కీర్తనీయ మహితాత్మానందభావప్రియా !

స్తోత్రాన్ సుప్రియ ! భక్తపాలన ప్రియా ! సిడ్నీపురీ శారదా !! 927.

శా. జ్ఞానైశ్వర్య పరాక్రమాదిగుణ సంపద్వైభవా ధీమతీ !

దుష్టద్దైత్య వినాశ కారణ మహాశక్త్యోఘ శోభామతీ !

త్రైమూర్త్యాది సమస్తదేవవినుత ప్రజ్ఞాప్రభావాన్మతీ !

జీవాన్ రక్షణ సన్మతీ ! స్తుతిమతీ ! సిడ్నీపురీ శారదా !! 928.

శా. వేదశ్శాస్త్ర శ్రుతిస్మృతే యుపనిషత్ కావ్యేన సంకీర్తితా !

జ్ఞానానందవిలోలయోగిజన హృత్పద్మాంతరావాసితా !

సర్వోన్నత్య సువిద్యమూలక శ్రుతిస్సమ్యక్స్తుతావైభవా !

వేదాంతప్రతిపాదితాన్ విలసితా ! సిడ్నీపురీ శారదా !! 929.

(4-2-2008 సోమవారం పుష్యకృష్ణ ప్రదోషం అభిషేకం)

శా. సంకల్పా ద్విచికిత్స కామ ధృతి భీఃరాహిత్య సంశోభినీ !
కర్మజ్ఞాన సమన్వయాన్విత మనోనైర్మల్య ప్రాభాసినీ !
కార్యప్రేరణ భావనామయ మనోనైశ్చల్యధీరాగ్రణీ !
స్వాధీనత్వ మనస్వినీ ! వరఖనీ ! సిడ్నీపురీ శారదా !! 930.

శా. సత్కీర్తిప్రతిభాసితామరనుత శ్శీలాతిశోభాకృతీ !
వాత్సల్యామిత ప్రేమపూరిత సుధాహాసా విలాసాధృతీ !
కారుణ్యామృత జీవరక్షణ గుణాలంకార తేజస్వతీ !
మాతా ! మానవతీ ! మహేశయువతీ ! సిడ్నీపురీ శారదా !! 931.

శా. సర్వజ్ఞత్వ స్వతంత్ర నిత్యత యనాదిర్బోధ సంపూర్ణతాఽ
నంతత్వాన్ పరమేశ లక్షణ ప్రభాసద్భాస విశ్వేశ్వరీ !
బ్రహ్మాండాదిక విశ్వపాలక మహేశీ ! దివ్యశక్తీశ్వరీ !
కాలాతీత విరాజమాన రమణీ ! సిడ్నీపురీ శారదా !! 932.

శా. సర్వస్సృష్టి నియంత్ర పాలన సమర్ధాకార ధీరాకృతీ !
విజ్ఞానప్రభ భాసమాన మహదానందానుభావాకృతీ !
నిత్యస్సత్య సమత్వతత్త్వ సహిత సత్త్వాత్మకా ధీమతీ !
ఆనందాన్విత మంగళాకృతనుతీ ! సిడ్నీపురీ శారదా !! 933.

(8-2-2008 శుక్రవారం)

*శ్లో: విశ్వమాతా జగద్ధాత్రీ విశాలాక్షీ విరాగిణీ !*

*ప్రగల్భా పరమోదారా పరామోదా మనోమయీ !!* *173*

శా. వైశిష్ట్యత్వ సులక్షణాన్విత ఘనస్సృష్టిర్విధానాధృతా !

లోకాలోకపరీత సర్వజగతీ త్వత్కుక్షి సంరక్షితా !

విశ్వస్యోపరతేతి తత్త్వమహితా ! శ్రీ విశ్వమాతాన్నుతా !

విష్ణుత్తత్త్వ ప్రసిద్ధ సిద్ధవినుతా ! సిడ్నీపురీ శారదా !! 934.

శా. భూదేవ్యస్యసమాన ప్రేమసహనల్లక్షణ్య సంశోభినీ !

బ్రహ్మాండావృత శక్తిసంయుత నియంత్రాకార సద్వేషిణీ !

సర్వజ్జీవ సుపోషణాగుణ జగద్ధాత్రీ ! సుధావర్షిణీ !

సృష్టిల్లీలవినోద మోద రమణీ ! సిడ్నీపురీ శారదా !! 935.

శా. విశ్వాన్ పాలనలోల దృష్టిసహిత త్కారుణ్య వీక్ష్యాధృతీ !

సూక్ష్మాణుః పరిమాణమాత్ర విపులద్బ్రహ్మాండ దృశ్యాకృతీ !

త్రైకాలాత్మక దృష్టి సంయుత విశాలాక్షీ ! కృపాక్షీమతీ !

యాసృష్టిప్రళయాధిదర్శనమతీ ! సిడ్నీపురీ శారదా !! 936.

శా. వాంఛాప్రేరిత రాగరాహిత విశుద్ధానంద సద్రూపిణీ !

యోగజ్ఞానసమన్వితాకృత ప్రభా భాసావిలాసాన్మణీ !

త్రైగుణ్యాద్యరివర్గ సృష్టికియుతా తద్వాసనారాహిణీ !

సల్లావణ్య విరాగిణీ ! వరమణీ ! సిడ్నీపురీ శారదా !! 937.

(15-2-2008 శుక్రవారం)

శా. సర్వస్సృష్టి విశిష్టకృత్య ప్రతిభాసంపన్న భావాప్రభా !
ప్రౌఢప్రజ్ఞ సమన్వితాద్భుత జగత్పాలాధి దైవాన్నిభా !
దైత్యస్సంహర శిష్టరంజన గుణాధిక్య ప్రగల్భా ! శుభా !
నిత్యజ్ఞానప్రపూర్ణభావ ప్రతిభా ! సిడ్నీపురీ శారదా !! 938.

శా. విశ్వజ్జీవ సమత్వపాలన కృపాపారీణతా భాసురా !
నామోచ్చారణమాత్ర పాపనిహతా ! సౌభాగ్యసంపత్కరా !
యోగీన్మానస సంచరిత్వ పరమోదారా ! ప్రభావాద్వరా !
భక్తాభీష్ట సదా ప్రమోదకవరా ! సిడ్నీపురీ శారదా !! 939.

(20-2-2008 బుధవారం మాఘపౌర్ణమి అభిషేకం)

శా. జ్ఞానాద్భాస యతీంద్రియామహిత యోగానంద సత్సంపదా !
జీవాన్ లాలన పాలనాద్భుత దయాసారాభి హర్షప్రదా !
పూర్ణామోద ప్రపూరితాద్భుత పరామోదా ! స్వభావాస్పదా !
ఆత్మానంద ప్రభావ ప్రజ్ఞ వరదా ! సిడ్నీపురీ శారదా !! 940.

శా. బ్రహ్మత్వం మననాధిమగ్న పరమానందానుభావాన్మయీ !
సూక్ష్మస్థూలపదార్థతత్త్వ విశదద్భావోల్లసా ధీమయీ !
అద్వైతాత్మక తత్త్వనిశ్చల మనోల్లాసా విలాసాన్మయీ !
శుద్ధబ్రహ్మ మనోమయీ ! గుణమయీ ! సిడ్నీపురీ శారదా !! 941.

(22-2-2008 శుక్రవారం)

*శ్లో. వ్యోమకేశీ విమానస్థా వజ్రిణీ వామకేశ్వరీ !*

*పంచయజ్ఞప్రియా పంచప్రేతమంచాధిశాయినీ !!* *174*

శా. ఆకాశప్రతిభాసితాకృత ఘనస్సౌందర్య సత్కేశినీ !
ధైర్య స్థైర్య గభీరపూర్ణ విలసత్ మాహేశ్వరా భామినీ !
కాలాభ్ర ప్రళయాంధకార సకళా చిద్వ్యోమకేశీమణీ !
సృష్టిత్కారణ కాంతితత్త్వ రమణీ ! సిద్ధీపురీ శారదా !! 942.

శా. బ్రహ్మాండావృతశక్తిమాత్ర గగనాత్ సంచార ధీరాన్వితా !
మేరోర్మధ్య విరాజమాన శిఖరాగ్రస్థా ప్రభా భాసితా !
శ్రీ చక్రాంతరబిందుమధ్యగ విమానస్థా ! దయాపూరితా !
కక్ష్యాతీత విహారశక్తి మహితా ! సిద్ధీపురీ శారదా !! 943.

శా. దైత్యాన్ సంహర సర్వశక్తి మహిమోపేతాయుధా ధారిణీ !
ఇంద్రాణీ వరనామ భక్తజనతా కారుణ్య రక్షామణీ !
శ్రీ చక్రాంతర యష్టమావరణ గుహ్యాస్థిత్య శోభామణీ !
వాగ్వజ్రేశ్వరి ! వజ్రిణీ ! సురమణీ ! సిద్ధీపురీ శారదా !! 944.

శా. దివ్యాస్త్రాన్విత వామకాఖ్య సురసంఘాధ్యక్ష దీక్షాకరీ !
సృష్టిత్తత్త్వ సమస్త దివ్యపురుషాకారాధి శక్తీశ్వరీ !
మంత్రాధిష్ఠిత వామకేశ్వర ఘనస్తంత్రాధి మాహేశ్వరీ !
వామాధిష్ఠిత వామకేశ్వరి ! మణీ ! సిద్ధీపురీ శారదా !! 945.

(29-2-2008 శుక్రవారం)

శా. వేదాధ్యాపన, హోమకార్య, పితృతర్పణ్య ప్రధానక్రియా
భూతాద్యజ్ఞ, మనుష్యయాగ క్రియతాన్ సంతుష్ట సంప్రీతయా !
కౌళాచారక యామళాది ఘనతంత్రా ! పంచయజ్ఞప్రియా !
శ్రద్ధాభక్తిదయావివేకవరదా ! సిడ్నీపురీ శారదా !! 946.

శా. బ్రహ్మావిష్ణుమహేశరుద్రశివ పంచబ్రహ్మ సంవేదినీ !
పంచగ్రంథి సమన్వితాకృత ఘనస్సింహాసనావాసినీ !
సాహస్రారక యూర్ధ్వబిందునిలయా ! కామేశ్వరా భామినీ !
పంచప్రేత సుమంచశాయిని ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 947.

(7-3-2008 శుక్రవారం)

*శ్లో. పంచమీ పంచభూతేశీ పంచసంఖ్యోపచారిణీ !*

*శాశ్వతీ శాశ్వతైశ్వర్యా శర్మదా శంభుమోహినీ !!* 175

శా. పంచన్మాత్రక దండనాథవిదితా వారాహి ప్రఖ్యాతయా !
పంచద్భూత ప్రసిద్ధశక్తి గగనాకారాధి యానందయా !
పంచావస్థ తురీయ సుస్థిత యహంబ్రహ్మోస్మి వాక్యార్థయా !
సాయుజ్యాత్మక పంచమీ ! శుభమయా ! సిడ్నీపురీ శారదా !! 948.

శా. పృథ్వ్యాపః ఘనతేజ వాయు గగనా భూతాన్నియంత్రాదృశీ !
సృష్టిత్కారణ మూలద్రవ్య నిబిడశ్శక్తిప్రభావాదృశీ !
కాలాతీత గుణాధికాద్భుత సువేశీ ! పంచభూతేశ్వరీ !
జీవాధార ప్రభావభూత నియతా ! సిడ్నీపురీ శారదా !! 949.

శా. కర్మజ్ఞానగుణేంద్రియాణి సుకృతస్సంసేవనా తోషిణీ !
ప్రాపంచాత్మక విశ్వసన్నుత శుభాలంకార సద్వేషిణీ !
తన్మాత్రాన్విత యంతరాంతర మహాయజ్ఞే సదా హర్షిణీ !
పంచస్సాంఖ్యుపచారిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 950.

(14-3-2008 శుక్రవారం)

శా. త్రైకాలాంతర నిత్యసుస్థిత సమర్ధశ్శక్తి శోభావతీ !
విశ్వవ్యాప్త నిరంతరామయ పరబ్రహ్మాత్మకా ధీమతీ !
సత్యం జ్ఞాన మనంత బ్రహ్మవిదిత ద్వేదాధికారాన్మతీ !
నిత్యస్సాత్త్విక శాశ్వతీ ! శుభమతీ ! సిడ్నీపురీ శారదా !! 951.

శా. సత్త్వత్తత్త్వ సమర్ధభావయుత నిత్యైశ్వర్య శోభావరా !
వాంఛారాహిత సన్మనస్థిత జగత్పాలాధిశక్తీశ్వరా !
బ్రహ్మానందసుధాబ్ధిసంచరితభావా ! శాశ్వతైశ్వర్య ధీ
రా ! ప్రాచుర్యప్రభావ భాసురవరా ! సిడ్నీపురీ శారదా !! 952.

శా. శాంతి క్రాంతి మనోవికాస మహదానందానుభూతిప్రదా !
మోక్షాభీష్ట ముముక్షుసాధన ప్రవృత్తిర్యోగమార్గప్రదా !
విజ్ఞాన ప్రతిభాసమాన వినయోపేతాధి లక్షణ్యదా !
ఆత్మానంద సుశర్మదా ! యభయదా ! సిడ్నీపురీ శారదా !! 953.

శా. జ్ఞానానంద సుఖస్వరూపయుత మాహేశాన్మనోహారిణీ !
సృష్టిద్భావన కారణాకృత మహాకామేశ యాహ్లాదినీ !
జీవాంతర్య సదాశివాఖ్య పరతత్త్వజ్ఞాన సంధాయినీ !
చిద్రూపాత్మక శంభుమోహిని ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 954.

(21-3-2008 శుక్రవారం ఫాల్గుణపౌర్ణమి)

*శ్లో. ధరా ధరసుతా ధన్యా ధర్మిణీ ధర్మవర్ధినీ !*

*లోకాతీతా గుణాతీతా సర్వాతీతా శమాత్మికా !!* *176*

శా. బ్రహ్మాండాకృత సర్వసృష్టి నియతశ్శక్తిత్వ శోభావరా !

విశ్వాధార శమాది సద్గుణగణాలంకార తేజస్కరా !

పృథ్వ్యాకార సమస్తజీవ గుణకర్మాధిష్ఠితా ! ధీవరా !

సర్వాధార సుధీవరా ! పురధరా ! సిడ్నీపురీ శారదా !! 955.

శా. పృధ్వీభారవహాన్ మహోన్నత హిమాద్రీశానురాగాస్సుతా !

భూజాతాకృత సర్వజీవయచలాకారాన్వితా భాసితా !

సృష్టిర్మూల ప్రకృత్యలంకృత శుభాకారా ప్రభా శోభితా !

అత్యంతన్మహిమాన్వితా ! ధరసుతా ! సిడ్నీపురీ శారదా !! 956.

శా. జ్ఞానశ్చింతన బంధమోక్ష సమభావాన్ శాంతిబోధావరా !

సర్వైశ్వర్య సమన్వితా వరశుభాభీష్టాన్ ప్రసాదాత్కరా !

స్థూలతత్త్వ ప్రధానసూక్ష్మగుణ సంపన్నామ ధీరావరా !

ధన్యా ! మాన్య యనన్యలక్షణవరా ! సిడ్నీపురీ శారదా !! 957.

శా. వేదశ్శాస్త్రప్రబోధ ప్రాథమిక ధర్మాన్ ధారయాన్ రక్షిణీ !

దుస్సంకల్పవినాశధృత్య సుమనప్రోత్సాహ దీక్షామణీ !

సౌజన్యాన్విత శాంతిసత్త్వ సమతాతత్త్వజ్ఞ విద్వన్మణీ !

ధర్మాధార సుధర్మిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 958.

శా. సత్యం న్యాయ తపో దయాత్మక వరద్ధర్మాన్ సదాపోషిణీ !

విశ్వశ్రేయ ప్రధానకారణయుతాద్ధర్మాని సంవర్ధనీ !

సర్వజ్జీవ సమర్ధధర్మచరిత స్సంకల్ప ప్రాసాదినీ !

సర్వోత్కృష్ట సుధర్మవర్ధిని ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 959.

(28-3-2008 శుక్రవారం)

శా. ఊర్ధ్వాధో భువనాధికర్త్వయుత లోకాతీత ప్రజ్ఞాన్వితా !
పాంచద్భౌతిక ప్రజ్ఞకారణ పరాశక్తి ప్రభాసాకృతా !
షట్చక్రోపరి పద్మసుస్థిత సుధాసింధో ప్రభాభాసితా !
లోకాతీత ప్రభావభాసమహితా ! సిడ్నీపురీ శారదా !! 960.

శా. త్రైగుణ్యాత్మక సృష్టికార్య గుణశక్త్యాతీత తత్త్వాకృతా !
ధైర్యోదార దయాక్షమాది సుగుణాతీతాధి లక్షణ్యతా !
గర్వాహంకృత కామక్రోధవిగుణాతీతాధికారాన్వితా !
నైర్గుణ్యాకృత తత్త్వశోభితనుతా ! సిడ్నీపురీ శారదా !! 961.

శా. జ్ఞానాతీత త్రిశక్తితత్త్వ పరతంత్రాకార సత్యాకృతా !
సృష్టిత్కారణ పాంచభౌతిక గుణారాహిత్య తత్త్వాన్వితా !
బ్రహ్మైత్మైక్యప్రభావసంయుత ప్రకాశాకార శోభాధృతా !
సర్వాతీత ప్రతాప భావనయుతా ! సిడ్నీపురీ శారదా !! 962.

శా. యాసర్వేంద్రియ నిగ్రహోద్గుణవహా లక్షణ్యధీరాత్మకా !
యోగాభ్యాస శమస్తమస్య నియతాధ్యాసే సురక్షాత్మకా !
నైష్కర్మ్యాధృత శక్తిసంయుత జగత్పాలాధి దీక్షాత్మకా !
శాంతాకార శమాత్మికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 963.

(11-4-2008 శుక్రవారం)

(29-3-2008 శనివారం నాడు మా రెండవ మనుమడు చి. శ్రీహరి జననం
వల్ల ఆ వారమంతా వసంతనవరాత్రుల సమయంలో గుడికి వెళ్లలేదు.)

*శ్లో. బంధూకకుసుమప్రఖ్యా బాలా లీలావినోదినీ !*

*సుమంగళీ సుఖకరీ సువేషాఢ్యా సువాసినీ !!* *177*

శా. ఉద్యద్భాను ప్రభాస వర్ణకలిత త్వుష్పాంగరాగాయుతా !
విజ్ఞానాత్మక ప్రజ్ఞసంయుత వికాసా భాసమానాన్వితా !
యోగస్సాధన మగ్నమానస సుమద్బంధూకప్రఖ్యాద్భుతా !
సర్వస్సృష్టివికాస కాంతికలితా ! సిడ్నీపురీ శారదా !! 964.

శా. త్రైకూటాత్మకబీజమంత్ర మహిమోపేతాధికారాత్కళా !
దుర్గాఖ్యా నవవర్షశోభిత కుమార్యాదార్య శోభత్కళా !
భండద్దైత్యవినాశకారణ పరాశక్తిప్రకాశాత్కళా !
బాలా ! శీలగుణాన్వితాద్భుతకళా ! సిడ్నీపురీ శారదా !! 965.

శా. విశ్వన్నాటకక్రీడలోలన భవానందా కళాలాసినీ !
సృష్టిస్థిత్లయకార్య కారణ గుణాభాసే సదాలోలినీ !
నైశ్చల్యాత్మక యోగిమానస సుధాసారాధి సమ్మోదినీ !
లీలాకార్యవినోదినీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 966.

(18-4-2008 శుక్రవారం)

శా. సర్వశ్శోభన భోగభాగ్యయుత సౌభాగ్యప్రదాకారిణీ !
సర్వైశ్వర్యనిబద్ధ మంగళవరస్స్వోత్రాన్ సదాధారిణీ !
శ్రీ విద్యాచరణేతి పుణ్యయువతీ సన్మానసాంతర్మణీ !
బ్రహ్మైక్య సుమంగళీ ! సుమగళీ ! సిడ్నీపురీ శారదా !! 967.

(19-4-2008 శనివారం సర్వధారి సంవత్సర చైత్రపౌర్ణమి)

శా. సౌభాగ్యాధికభోగసంపదయుత స్సౌఖ్యానుభావాత్కరీ !
ధర్మార్థాన్విత కార్యకారణ సుసంకల్పాన్ ప్రదానాత్కరీ !
మోక్షజ్ఞానప్రభావ సత్త్వగుణ సంపత్ సౌఖ్యశోభత్కరీ !
బ్రహ్మానంద ప్రసాదితా ! సుఖకరీ ! సిడ్నీపురీ శారదా !! 968.

శా. సర్వోత్కృష్ట సుమంగళాభరణ వస్త్రాద్యాన్ సదా ధారయా !
విశ్వన్మోహన సౌకుమార్య కలితాలంకార సంశోభయా !
నిత్యన్నూతన యౌవనాధిక సువేషాఢ్యా ! మనోజ్ఞాలయా !
సత్త్వస్సంపద తత్త్వపూర్ణ నిలయా ! సిడ్నీపురీ శారదా !! 969.

శా. నిత్యానంత సుశాశ్వతాధృత మహామృత్యుంజయాభామినీ !
సౌభాగ్యాభరణాధిభూషిత సుమంగళ్యాకృతా పావనీ !
దేహార్ధాకృత శర్వమానస మహోల్లాసానుసంధాయినీ !
నిత్యన్నూత్న సువాసినీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 970.

(25-4-2008 శుక్రవారం)

*శ్లో. సువాసిన్యర్చనప్రీతా-ఽశోభనా శుద్ధమానసా !*

*బిందుతర్పణసంతుష్టా పూర్వజా త్రిపురాంబికా !!* 178

శా. పాతివ్రత్యమహత్త్వ సత్త్వయుత భామానేక సంపూజితా !

త్వద్రూపాత్మక పుణ్యమానిని సమర్చన్యేన సంతోషితా !

శ్రీ చక్రార్చన సత్ఫలాధిక సువాసిన్యర్చనప్రీయుతా !

భక్తాన్ రక్షణ దీక్షదక్షమహితా ! సిడ్నీపురీ శారదా !! 971.

శా. సౌందర్యాన్విత సత్త్వలక్షణ గుణాధిక్యే సదాభావనా !

విజ్ఞానాత్మక భావపూర్ణ మహదానందాన్వితా కామనా !

సర్వస్సద్గుణ భాసమాన విమలాకారాయుతా-ఽశోభనా !

విశ్వాన్ పాలన ! పాపనాశన ఘనా ! సిడ్నీపురీ శారదా !! 972.

శా. సత్సంకల్ప సమగ్రభావన మనస్స్వాభావ ప్రాభావితా !

నైర్మల్యాన్విత మానసాంతర సదా వాసాభిలాషాకృతా !

తత్పావిత్ర్య మనస్తురీయ యచలానందానుభావాధృతా !

బ్రహ్మానందిత శుద్ధమానసయుతా ! సిడ్నీపురీ శారదా !! 973.

శా. చిచ్ఛక్తిశ్చరణారవిందకృత తర్పణ్యేన సంతుష్టయా !

శ్రీ చక్రాంతర శక్తిమూలవర బిందుస్థాన సంస్థిత్యయా !

సాహస్రారక బిందుతర్పణ సుసంతుష్టా ! ప్రహృష్టాన్మయా !

క్షీరస్తర్పణ తుష్టమానస మయా ! సిడ్నీపురీ శారదా !! 974.

శా. సృష్ట్యాదిశ్శివశక్తిరూప పరమేశ్వర్యాంతరావాసితా !
ఇచ్ఛాజ్ఞానక్రియాతిశక్తిసహిత బ్రహ్మాండ సత్పాలితా !
మాయారూపక సర్వజీవ మనసాంతర్యే సదా సుస్థితా !
బిందున్మాత్రక పూర్వజా ! యచలజా ! సిడ్నీపురీ శారదా !! 975.

శా. స్థూలసూక్ష్మక కారణాత్మక శరీరాధీశ శోభాత్మకా !
చిత్పాకాశ విమర్శ బిందు వికసన్మూలాధి శక్త్యాత్మకా !
త్రైకూటాధిప శక్తిమూల త్రిగుణాతీతాధి భావాత్మకా !
చిన్మాత్రా ! త్రిపురాంబికా ! వరనికా ! సిడ్నీపురీ శారదా !! 976.

(2-5-2008 శుక్రవారం)

*శ్లో. దశముద్రాసమారాధ్యా త్రిపురాశ్రీ వశంకరీ !*

*జ్ఞానముద్రా జ్ఞానగమ్యా జ్ఞానజ్ఞేయస్వరూపిణీ !!* *179*

శా. శ్రీ చక్రాంతర సర్వశోభిత త్రిఖండాద్యాధిముద్రాన్ స్తుతా !

ఈశశ్శక్తి సుతత్త్వదర్శిత లసచ్చిన్ముద్రతాన్ హర్షితా !

శ్రీ విద్యాత్మక భంగిమాద్భుత దశన్ముద్రాసమారాధ్యయా !

చైతన్యాకృత శక్తిరూప వినుతా ! సిడ్నీపురీ శారదా !! 977.

శా. యాపంచావరణాధిదేవత వరాభీష్టాధిశక్తింకరీ !

చంద్రార్కాగ్ని ప్రభాస చాలిత సుషుమ్న్యామార్గ శోభంకరీ !

సృష్టిస్థితిలయకారణాధి త్రిపురాశ్రీ సర్వవశ్యంకరీ !

బ్రహ్మజ్ఞాన ప్రసాద భావలహరీ ! సిడ్నీపురీ శారదా !! 978.

శా. మౌనవ్యాఖ్యత ఛిన్నసంశయ మహద్విజ్ఞాన ప్రాకాశయా !

పూర్ణజ్ఞానప్రదర్శనాకృత చిదానందానుభావాన్మయా !

జీవబ్రహ్మసమైక్యసూచిత ఘనప్రజ్ఞాన ముద్రాన్మయా !

సర్వోన్నత్యప్రభావ ముద్రనిలయా ! సిడ్నీపురీ శారదా !! 979.

శా. అద్వైతస్థితి సాధనాయుత ఘనజ్ఞానప్రదానాకరా !

జ్ఞానాదేవతు మోక్షమార్గగమనాత్ గమ్యాన్ సురమ్యాకరా !

ఆత్మానాత్మవివేచనాన్విత పరావిజ్ఞానగమ్యావరా !

బ్రహ్మానంద సుధీవరా ! సురవరా ! సిడ్నీపురీ శారదా !! 980.

శా. నిత్యస్సత్యవిచార తత్త్వనియత ద్విద్యాధిప్రజ్ఞామణీ !
బ్రహ్మోహం శివతత్త్వ సంయుత మహద్విజ్ఞానధీరన్మణీ !
తద్జ్ఞానాత్ పరమార్ధ చింతిత పరబ్రహ్మైక్య చిద్రూపిణీ !
జ్ఞానజ్ఞేయ సురూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 981.

(9-5-2008 శుక్రవారం)

*శ్లో: యోనిముద్రా త్రిఖండేశీ త్రిగుణాఽంబా త్రికోణగా !*
*అనఘాఽద్భుతచారిత్రా వాంఛితార్థప్రదాయినీ !!* *180*

శా. శ్రీ చక్రాంతర కేంద్రబిందు వికసద్వ్యస్త సమస్తాకృతా !
సృష్టిత్కారణధారణాన్ గుణగణాధిష్ఠ ప్రతిష్ఠాన్వితా !
బ్రహ్మానంద యుపాసనాధిమహిత స్థానే సదా తిష్ఠతా !
శక్తిక్షోభిత యోనిముద్ర వినుతా ! సిడ్నీపురీ శారదా !! 982.

శా. అగ్ని స్సూర్య హిమాంశుతత్త్వ విదితత్ ఖండాధిశక్తీశ్వరీ !
వాక్ కామావరశక్తిఖండ మహితన్మంత్రాధిరాజేశ్వరీ !
త్రివ్యాహృత్యవరాధిపా ! ఘన త్రిఖండేశీ ! సురాధీశ్వరీ !
సౌషుమ్న్యాధ్గమనాధిశక్తి లహరీ ! సిడ్నీపురీ శారదా !! 983.

శా. సత్త్వద్రాజతమోగుణాన్విత జగన్నిర్మాణతా కారణా !
సర్వజ్జీవ సమత్వలాలన ప్రభా కారుణ్య దీక్షాద్గుణా !
సృష్టిస్థిత్‌లయ కారణాత్మక క్రియాపారీణతా సద్గుణా !
సూక్ష్మాకార సులక్షణాధి త్రిగుణా ! సిడ్నీపురీ శారదా !! 984.

శా. జీవాన్ లాలన పాలనాధృత దయాసారాంబుధారాంబికా !
త్రైగుణ్యాత్మక సృష్టికారణ గుణాధిక్య ప్రకాశాంబికా !
నానారూప ధరేణ ధర్మనియత స్వాతంత్ర్య మంత్రాంబికా !
అంబా ! శాంభవి ! వైభవాద్గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 985.

శా. అవ్యక్తత్వ మహద్యహంకృత విమర్శాకార మాయాకృతా !
సర్వవ్యాపక బిందురూప పరమేశశ్శక్తి పూర్ణాకృతా !
త్రైమూర్త్యాత్మక లోకపాలక త్రికూటాధార మూలాకృతా !
సర్వాధార త్రికోణగా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 986.

(16-5-2008 శుక్రవారం)

శా. దుస్సంకల్ప ప్రకల్ప పాపరహిత స్సాన్నిధ్య ప్రఖ్యాతయా !
ఆత్మజ్ఞానవిలోల యోగిమనసాంతర్యే సదా తిష్ఠయా !
కర్మాన్నాశన వాసనారహిత శుద్ధస్సత్త్వ సత్యాలయా !
బ్రహ్మానందవిహార ధీర యనఘా ! సిద్ధీపురీ శారదా !! 987.

శా. దుస్సాధ్య ఘ్ఘనకార్య సాధన మహత్త్వశ్శక్తి సంపన్నతా !
భండాన్మాహిష రాక్షసాన్ హత మహాశ్చర్యత్కృతా ధీయుతా !
ధర్మాధార ప్రవర్తనాద్భుత ఘనశ్చారిత్రయుక్తాకృతా !
సృష్టిత్పాలన యద్భుతాకృత నుతా ! సిద్ధీపురీ శారదా !! 988.

శా. సత్సంకల్ప ప్రకల్పవాంఛిత ప్రదానాధిక్య సంధాయినీ !
విశ్వశ్రేయకృతాన్ యభీష్టవర దానాధీర దైవాగ్రణీ !
సామర్థ్యాధృత వాంఛితార్థప్రద శక్తిర్యుక్తి ప్రాసాదినీ !
బ్రహ్మానందసుధాప్రదాత రమణీ ! సిద్ధీపురీ శారదా !! 989.

(23-5-2008 శుక్రవారం)

*శ్లో. అభ్యాసాతిశయజ్ఞాతా షడధ్వాతీతరూపిణీ !*

*అవ్యాజకరుణామూర్తి రజ్ఞానధ్వాంతదీపికా !!* 181

శా. ధ్యానైకాగ్రత దృశ్యమాన విమలజ్ఞానార్ధశోభాన్వితా !
జ్ఞానావిష్కృత శుద్ధసత్త్వ హృదయాంతర్యేణ యాత్మాశ్రితా !
ఆత్మైక్యాన్ వరమోక్షసాధనక్రియా యభ్యాస దీక్షాకృతా !
అభ్యాసాతిశయేన తత్త్వవిదితా ! సిడ్నీపురీ శారదా !! 990.

శా. వర్ణత్తత్త్వ జలాధిమంత్ర జగతాధ్వస్తీత చిద్రూపిణీ !
షట్చక్రోపరి చంద్రమండల సుధామధ్యస్థ సంవాసినీ !
ప్రాకాశాఖ్య విమర్శలక్షణ షడధ్వాతీత సద్రూపిణీ !
శ్రీ చక్రాంతర నిత్యవాస రమణీ ! సిడ్నీపురీ శారదా !! 991.

శా. లాభాత్కారణరాహితాన్ దయసుధాహర్షాతిరేకాన్మయా !
సర్వజ్జీవ సమత్వప్రేమ కరుణాలాలిత్య రాగాన్మయా !
జ్ఞానధ్యాన ప్రధానసాధక హృదంతర్యే సదా లాస్యయా !
అవ్యాజత్కరుణాభ్రమూర్తి నిలయా ! సిడ్నీపురీ శారదా !! 992.

శా. మాయాపూరిత సృష్టితంత్రతతి నిత్యత్తత్త్వ యజ్ఞానతా
న్నాశ జ్ఞానప్రదీప్త యాత్మగుణ సత్త్వత్తత్త్వ ప్రాకాశితా !
బ్రహ్మజ్ఞాన ప్రభావిభాసిత చిదానందానుభావాధి య
జ్ఞానధ్వాంతప్రదీపికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 993.

(30-5-2008 శుక్రవారం)

శా. నిష్కాలుష్య మనోవికాస కలిత జ్జీవే సదా వందితా !
బ్రహ్మాండాధిప దైవసన్నుత సుహృద్భావాధి శోభాయుతా !
ఆబ్రహ్మాది పిపీలికాంత సమతా కారుణ్య సత్వాల యా
బాలాన్ గోపవిదిత్వ తత్త్వచరితా ! సిడ్నీపురీ శారదా !! 994.

శా. బ్రహ్మావిష్ణుమహేంద్ర దైవతగణాన్ త్వయ్యాజ్ఞయా పాలయాన్
భీషాస్మాదనలేంద్ర సూర్య వరశక్తిర్మాత్ర శోభామయాన్
సర్వస్సృష్టి నియంత్రతంత్ర మహిమోపేతాధికా ధీర ! స
ర్వానుల్లంఘ్య ప్రశాసనా ! సురఘనా ! సిడ్నీపురీ శారదా !! 995.

శా. సర్వోత్కృష్ట యమేయశక్తి మహిమానీతాధి చక్రాలయా !
భూకైలాస సుమేరుప్రస్తర మహాయంత్రాధిపా ధీమయా !
బీజశ్శక్తియుతాక్షరాన్ విదిత శుద్ధస్సత్త్వ శోభామయా !
శ్రీ చక్రాద్వరరాజమధ్యనిలయా ! సిడ్నీపురీ శారదా !! 996.

శా. త్రైవర్గాత్మక తత్త్వలక్షణయుత జ్జీవాధిరాజేశ్వరీ !
సత్యస్సుందర శైవసద్గుణ గణాభాసా ప్రభావాత్కరీ !
స్థూలస్సూక్ష్మక కారణాకృత పురాధీశాధి మాహేశ్వరీ !
శ్రీ మత్త్రైపురసుందరీ ! సురవరీ ! సిడ్నీపురీ శారదా !! 997.

(6-6-2008 శుక్రవారం)

*శ్లో. శ్రీ శివా శివశక్త్యైక్యరూపిణీ లలితాంబికా !!*
*ఏవం శ్రీ లలితాదేవ్యా నామ్నాం సాహస్రకం జగుః !!182*

శా. విశ్వస్సృష్టివిధానకారణ మహేశప్రేమరాగార్ణవా !
సౌభాగ్యప్రభ భాసమానిత శుభాకారాంగ లాస్యశ్శివా !
జ్ఞానానందప్రతీక సత్త్వసహిత బ్రహ్మత్వ తత్త్వధ్రువా !
శ్రీ బీజాకృత శ్రీ శివా ! భవనవా ! సిడ్నీపురీ శారదా !! 998.

శా. కోట్యర్కప్రతిభాస మానిత ఘనశ్శక్తిప్రభాకారిణీ !
చంద్రశ్చంద్రికయోరివా మహితయా మాహేశ్వరాకారిణీ !
సాహస్రారకబిందుమధ్య శివశక్త్యైక్యత్వ సద్రూపిణీ !
సోఽహం హంస సురూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 999.

శా. ధైర్యోదారసుధీరసార మధురద్గాంభీర్య లాలిత్యతా
తేజస్సంయుత సౌకుమార్య విలసల్లావణ్య భావాంబికా !
లోకాతీతప్రభావ కోమల సురాధీశాధి శక్త్యాంబికా !
మాతా ! శ్రీ లలితాంబికా ! వరనికా ! సిడ్నీపురీ శారదా !! 1000.

(13-6-2008 శుక్రవారం)

శా. నామం వ్యాసప్రసాదితం సుమధురం బీజాక్షరా సంయుతం
భావం యోగిసుధీవరాన్విరచితం త్వయ్యాజ్ఞ ప్రాభావితం
త్వన్నామాక్షరశోభమాన మకుటం త్వత్పాదపద్మార్పణం
మాం మూఢాత్మన కేవలం కృతధునే ! మాంపాహి శ్రీ శారదా !! 1001.

(13-6-2008 శుక్రవారం)

# సమర్పణ

అమ్మా ! భవానీ ! అనేకకోటి బ్రహ్మాండ జననీ !!

నీ అనంత విశ్వసృష్ట్యాంతరంలో, ఆవగింజలో అరవైఆరోవంతు కన్న చిన్నదైన ఈ భూమ్మీద ఈ మారుమూలెక్కడో కూర్చున్న ఓ అజ్ఞానిని నేను. ఈ మహాసంసారాన్ని సమర్థవంతంగా నిర్వహించుకొస్తున్న మహా యిల్లాలివి నీవు. క్షణం తీరుబడీ, దమ్మిడీ ఆదాయం లేని బ్రతుకు నాది. నీదీ అంతేననుకుంటా ! అన్నీ కావాలనుకునే వెఱ్ఱి తాపత్రయం నాది ! ఏదీ అక్కర్లేదనుకునే తపోమయం నీది ! అసలేదో తెలియని అయోమయం నేను ! అంతా తెలిసున్న నిరామయువు నీవు !

ఈ బ్రహ్మాండగోళాలన్నీ వేళాపాళా లేకుండా చేసే గందరగోళాన్నంతా చిరునవ్వుతో సమర్థించుకొస్తూ, అంత హడావుడిలోనూ ఏదో ముంచుకుపోతున్నట్లు, ప్రతి శుక్రవారం నా కళ్లముందు కదలాడటం, నన్ను కదిలించడం నీకో ఆట ! "అల్పసంతోషివీవు నేనల్పమతిని" అని చెప్పుకున్నాను ఏనాడో ! నీకూ, నాకూ అల్పత్వం మాత్రమే సమానధర్మం. నాకంటె జ్ఞానశూన్యుడెవరూ దొరకలేదనుకుంటా నీకు ఆటపట్టించడానికి ! లేకపోతే ఏంటమ్మా ఇది ! పొట్టకోస్తే అక్షరమ్ముక్క లేనివాడిని, గట్టిగా మాట్లాడలేనివాడిని నన్ను పట్టుకుని నీ గుట్టుమట్లన్నీ నాచేత పలికిస్తావా !!

ఇదివరకు ఏదో సందర్భంలో నాగురించి నిజం చెప్పుకుని నిన్నర్థించానిలా.

ఉ. భాషయె సున్న, వాక్పటిమ భావము సున్నలు, పాండితీ ప్రభా
వేషము సున్న, సున్నయెగ విజ్ఞత, నీవయె నిల్వు సంఖ్యగా
దోషము లేని లక్షణతొ దోహదమిచ్చుచు గావుమమ్మ ! స
ద్భూషితయోషవమ్మ ! పరిభూషిత భాషసురూప ! శాంభవీ !!

'పోన్లే పాపం' అని నా మీద దయచూపావానాడు. నావైన అన్ని సున్నల ముందు నువ్వొక సంఖ్యగా నిల్చావు. అప్పుడేంటి ? ఎప్పుడూ నాకు నువ్వే కొండంత అండ ! అడిగినప్పుడల్లా నీ చల్లని ఆదరణ అందించావు. నీ నామశ్లోకాల్ని ఆకతాయితనంతో మొదలుపెట్టి, చేతులెత్తేశాను నా మామూలు అలవాటు ప్రకారం. నీకు తప్పలేదు మరి వాటిని పూర్తి చేయించడం !

నీవు పలకమన్నవన్నీ పలికాను. ఊరికే వస్తే కీర్తి ప్రతిష్ఠలూ, దక్షిణతాంబూలాలూ పుచ్చుకొని అంతా నా ప్రజ్ఞేనని గొప్పలు చెప్పుకోవడంలో నేను ప్రధముణ్ణి. కాని, నీవు పలికించినవన్నీ నావిగా చెప్పుకుని బుజాలెగరేసుకుంటే, తర్వాత వచ్చే సాధకబాధకాలు నాకెందుకొచ్చింది ! పలుకు, పలికేదీ, పలికించేదీ అన్నీ నువ్వేగా ! అందుకే 'ధ్యాన ధ్యాతృ ధ్యేయరూపా' అని సరైన పేరు తగిలించుకున్నావు ! ఈ పలుకుల స్ఫూర్తి నీవు ! పలికించే ప్రజ్ఞామూర్తి నీవు ! పలికే ధ్వనివర్తి నీవు ! ఫలితంగా వచ్చే కీర్తీ నీదే !! ఇదంతా నీకు నా వినయవినమిత సమర్పణ !! దయతో స్వీకరించవమ్మా !!

అమృతధారాగా వెలువడిన నీ నామశ్లోకాల్లో నావంతు ఏముందో చివరలో ఇలా చెప్పుకున్నా నీతోటి - నీకు గుర్తుందో లేదే గాని.

శా. నామం వ్యాసప్రసాదితం సుమధురం బీజాక్షరా సంయుతం
భావం యోగిసుధీవరాన్విరచితం త్వయ్యాజ్ఞ ప్రాభావితం
త్వన్నామాక్షరశోభమాన మకుటం త్వత్పాదపద్మార్పణం
మాం మూఢాత్మన కేవలం కృతధునే ! మాంపాహి శ్రీ శారదా !!

ఈ పనిలో నేను ఊరికే ధ్వనికారుణ్ణే గాని ఘనకార్యం చేసినవాడిని కాను. నీ యాజ్ఞ మేరకు నీనుంచి మొదలై, మహర్షులు, పండితుల ద్వారా మళ్లీ నీకే చేరిన

అనంతభావలహరిలో నేనొక అతి చిన్న తుషారప్రసారాన్ని మాత్రమే ! నావంటి అల్పజీవికి అదే కోటిజన్మల పుణ్యఫలం !!

ఇంతటి అద్భుతవరాన్ని పుచ్చుకున్నా తృప్తి పడకుండా కాసిని కొసరులడగడం నాకో దురలవాటు.

- గత నాలుగున్నర యేళ్లుగా, ప్రతి శుక్రవారం మిన్ను విరిగి మీద పడ్డా చలించని దిట్టమైన పట్టుదలతో, నా చాదస్తాన్ని నీతో బాటు ఓర్పుగా భరించి, నన్నెంతో ఆదరించిన శ్రీ మతి మాలా, శ్రీ శ్రీ నివాసన్ దంపతులనూ, వారి కుటుంబాన్నీ చల్లగా కాపాడవమ్మా !
- అల్లాగే, నన్నూ, నా అజ్ఞానాన్నీ ఎంతో ఓపికతో భరించి, నన్ను తరింపజేసిన నీ భక్తబృందాన్ని నిండుమనసుతో దీవించవమ్మా !
- ఈ నీ నామశ్లోకాల్ని కొన్నైనా చదివిన, విని ఆనందించిన వారందరికీ ఆయురారోగ్యైశ్వర్యాలను, భక్తినీ, భుక్తినీ, ముక్తినీ ప్రసాదించవమ్మా !
- నీకైతే తప్పదనుకో నా చాదస్తాన్నీ, పెంకితనాన్నీ భరించడం ! మిగతా వాళ్లకేం అవసరం? అయినా, నామీద ప్రేమతో వారి జీవనవిధానాల్నే మార్చుకుని, నన్ను ఎంతో సహనంతో అభిమానిస్తున్న నీ కోడలు చి. సౌ. వసుంధర, నీ మనమళ్లు చి. విశ్వమురళీకృష్ణ, చి. విజయరాఘవలను - నీ వాళ్లే గనుక - నువ్వే చూసుకుంటావనుకో ! అందుకు నిదర్శనాలు బోలెడున్నాయి. కాబట్టి ఇది కొసరు కాదులే !

సరే ! నువ్వు కసురుకోక ముందే ఈ కొసర్లు ఆపేస్తాన్లే !

ఇక నా సంగతికొస్తే, ఇది కొసరుల్లోకి రాదు, అసలే ! చూశావా ! ఎంత స్వార్థపరుణ్ణి కన్నావో ! కాస్తంత కరుణించి, తొందరగా నా దుర్గుణాలన్నీ

గుట్టుచప్పుడు కాకుండా, మూడోకంటివాడికి తెలియకుండా తొలగించకపోతే "ఈ దుశ్చేష్టుణ్ణి కన్న మహా యిల్లాలు ఈవిడే!!" అని నిన్నే అందరూ వేలెత్తి చూపిస్తారు.

"కష్టాలు లేకుండా కరుణించవమ్మా!" అని ప్రాధేయపడితే నువ్వేం మాట్లాడవైతివి ! అందుకే నా కైలాసశిఖర సందర్శన యాత్రలో ఇలా అభ్యర్థించాను నిన్ను.

ఉ. కష్టములేక చూచు పని కాదని యందువ యేని యట్లెకా
కష్టము వచ్చినప్డు మరి గ్రక్కున ప్రక్కన నీవు నిల్చి నీ
ఇష్టము వచ్చినట్లు నను నీడ్చియు బైటకు నెట్టవమ్మ ! దు
శ్చేష్టుడ నాకు సాయమది చిన్నది చేయుమ యమ్మ శాంభవీ !!

నీ చేతుల్లో ఉన్నదే గనుక కాస్త ఆ చిన్న సాయం మట్టుకు చేసిపెట్టు.

పన్లో పని, నీకో క్షణం తీరిక దొరికినప్పుడు - కనురెప్పలు మట్టుకు వెయ్యబోకమ్మా ! 'ఉన్మేషనిమిషోత్పన్న విపన్న భువనావళి' వనే పేరు నీకుందని తెలిసే అంటున్నా - దేన్ని తెలుసుకుంటే, ఇంకేమీ తెలియనక్కర్లేదో అది కాస్తా నా చెవిన వేసెయ్ చాలు !!

ఇదివరకు చాలాసార్లడిగాను 'మళ్లీ జన్మ లేకుండా చెయ్యమ'ని. అది కుదరదంటావేమో ! అల్లాగైతే, అన్ని జన్మల్లోనూ నన్ను చూసుకునే బాధ్యత నీదే. అది మరింత కష్టమేమో నీకు ! సరే ! నీకేది సులువనిపిస్తే అదే చేసిపెట్టు !!

"హారినీ ! ఏదో కుర్రకుంక అఘోరిస్తున్నాడు పోన్లే గదా ! అని నాలుగు మాటలు పలికిస్తే, అవే 'సమర్పణ' అంటూ మళ్లీ నాకే అప్పగించి, దానికి ప్రతిఫలంగా అసళ్లు, కొసర్లు తెగ అడుగుతున్నాడే?" అని కసురుకుంటావేమో ! ఇది నీకు శంకరాచార్యులవారి కాలంనుంచీ అలవాటేగా ! ఆయన సౌందర్యలహరిలో నీ గురించి బోలెడు చెప్పేసి, చివరలో

శా. ప్రదీపజ్వాలాభి ర్దివసకర నీరాజనవిధిః

**సుధాసూతేశ్చంద్రోపలజలలవైరర్ఘ్యరచనా**

**స్వకీయై రంభోభిః సలిలనిధి సౌహిత్యకరణమ్**

**త్వదీయాభిర్వాగ్భిస్తవ జనని వాచాం స్తుతిరియమ్ !!**

అంటూ నువ్విచ్చినవి నీకే నైవేద్యం పెట్టడం తప్పులేదని ప్రపంచానికి నేర్పేశారు.

అయినా నువ్వు 'క్షిప్రప్రసాదిని'వి ! కొంచెం అడిగితే కొండంత యిచ్చే పెద్ద మనసు నీది ! పైవాటన్నిటితో బాటు ప్రతిక్షణం **"త్వమేవాహం, భవానిత్వమ్"** అంటూ నిన్నే తలుచుకుంటూ, నీ పవిత్ర చరణారవింద భావనాకవనావనంలో విహరించేటట్లు నన్ను దీవించవమ్మా !!

సర్వేజనా స్సుఖినోభవంతు ! సమస్త సన్మంగళానిసంతు !!

ఈ నీ విశాలవిశ్వాన్ని సర్వదా కాపాడుతూండమ్మా !!

నీ అవ్యాజ కరుణాంతరంగానికీ, నీ అపార ప్రేమ తరంగానికీ పాత్రుడనైన

**- తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి**